కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : ఆదివారం 11 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 128, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## శ్రీశైలం ప్రాజెక్టుకు తగ్గిన వరద




**శ్రీశైలం ఆగస్ట్ 10 (నిఘా న్యూస్)** కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం తగ్గు ముఖం పట్టింది. శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 1,84,786 క్యూసెక్కులు, తుంగభద్ర ద్వారా 17,916 క్యూసెక్కుల నీటితో కలిపి 2,02,702 -వివరాలు2లో

### బ్రెజిల్ విమాన ప్రమాదంలో..

## 61మంది దుర్మరణం

**సావోపాలో వద్ద కుప్ప కూలిన విమానం** 2




### బీఆర్ఎస్ కొమ్ముగాసిన ఐఏఎస్‌లకే...

# కాంగ్రెస్ పోస్టింగులు



**కేటీఆర్ జైలుకెళ్లడం ఖాయం**

**బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ**

- అరెస్టు పనిని రేవంత్ చూసుకుంటారు
- తనతో పాటు ఎందరినో జైల్లో వేయించి హింసించారు
- ఆయన అరాచకాలు అవినీతి తెలిసిందే
- బీఆర్ఎస్, బీజేపీ విలీనం అంతా ట్రాష్
- కవిత బెయిల్, కోర్టు అంశాన్ని పార్టీతో ముడి పెట్టవద్దు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ ఆగస్ట్ 10(నిఘా న్యూస్)** మాజీ మంత్రి కేటీఆర్‌కు జైలు తప్పదని, ఆయన చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసునని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ విలీనం వార్తలను ఆయన కొట్టి పారేశారు. బిఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కేటీఆర్‌ను జైలుకు పంపే పనిని సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని చెప్పారు. తనతోపాటు ఎందరో బీజేపీ కార్యకర్తలను నాయకులను కేటీఆర్ జైల్లో వేసి హింసించారని దానిని తానింకా మర్చిపోలేదని అన్నారు. బీఆర్ఎస్ బీజేపీతో చర్చలు జరిపినట్టు వస్తున్నవి ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ ఓ ఔట్ డేటెడ్ పార్టీఅని అన్నారు. కవిత బెయిల్ కు బీజేపీకి ఎలాంటి సంబంధం -వివరాలు2లో



**సోదరుల కోసమే రేవంత్ అమెరికా పర్యటన ఒట్టి మాట**




### గూగుల్ ప్రతినిధులతో

## రేవంత్ చర్చలు

**త్వరలో ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్**

**హైదరాబాద్‌లో జోయిటిస్ కంపెనీని విస్తరించాలని నిర్ణయం**

**హైదరాబాద్ ఆగస్టు10 (నిఘా న్యూస్)** అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతి నిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడిరచాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు. సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, -వివరాలు2లో



### తెల్ల రేషన్ కార్డులు...

## ఇప్పట్లో లేనట్టేనా

**రేషన్ కార్డుల జారీ విధి విధానాలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ**

**ఇతర రాష్ట్రాలలో జారీ ప్రక్రియ అధ్యయనం**

**ప్రజా ప్రతినిధుల సలహాలు తీసుకోవాలని ఆదేశం**

**హైదరాబాద్ ఆగస్ట్ 10(నిఘా న్యూస్)** ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే -వివరాలు2లో

### వయనాడ్ బాధితులకు

## ప్రధాని భరోసా

**ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం**

**సీఎం పినరయ్‌తో కలసి అధికారులతో సమీక్ష**



**తిరువనంతపురం,ఆగస్ట్ 10 (నిఘా న్యూస్)** కేరళలో ప్రకృతి ప్రకోపానికి బల్కైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాఅధికారులతో ప్రధాని సవిరీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ వయనాడ్‌లో కొండచరియలు విగిరి పడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందల మంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి -వివరాలు2లో



### గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికి

## నిధుల విడుదల

**రైతు అవగాహనా సదస్సులో మంత్రి పొన్నం**

**సిద్దిపేట ఆగస్ట్ 10(నిఘా న్యూస్)** దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదిక క్లస్టర్‌లో మంత్రి -వివరాలు2లో

### అసెంబ్లీలో గవర్నర్‌తో...

## అబద్ధాలు చెప్పించిన ఘనుడు

**ఏపీలో రెడ్‌బుక్ రాజ్యమేలుతోంది**

**అబద్ధపు లెక్కలు శ్వేత పత్రాలతో మోసం**

**ట్విట్టర్ వేదికగా చంద్రబాబుపై మండిపడ్డ జగన్**



**అమరావతి ఆగస్ట్ 10(నిఘా న్యూస్)** ఏపీలో రెడ్‌బుక్ రాజ్యామేలుతోందన్నారు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని, హామీలను నాది గ్యారంటీ అని చంద్రబాబు పదే పదే చెప్పారు. ఇప్పుడు హావిరీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పచ్చిమోసం కాదా చంద్రబాబు అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. అలాగే, అబద్ధపు లెక్కలతో, తప్పుడు శ్వేతపత్రాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..‘చంద్రబాబు.. ఎన్నికలప్పుడు ఈ రాష్ట్రం బాధ్యత నాది అన్నారు. పైపెచ్చు రాష్ట్రానికి -వివరాలు2లో

### మహనీయుల చరిత్రను...

## నేటి తరానికి అందించాలి

**అమరావతిలో మ్యూజియం ఏర్పాటు చేయడం హర్షణీయం**

**కుప్పుస్వామి విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు** 2

### తెలంగాణలో

## టీడీపీ పదవుల రద్దు

**పార్టీ బలోపేతానికి త్వరలో నూతన కార్యవర్గం**

తెలుగు జాతి ఎదిగేలా విజన్ 2047 మార్గ దర్శకాలతో ముందడుగు

**ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**

సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చించిన బాబు



2


### సుప్రీం తీర్పును అన్ని రాష్ట్రాలు

## అమలు చేయాలి

**ప్రధాని మోడీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ**

**ఢిల్లీలో మీడియాతో మందకృష్ణ మాదిగ**

న్యూఢిల్లీ ఆగస్ట్10(నిఘా న్యూస్) ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు. ఢిల్లీలో మందకృష్ణ -వివరాలు2లో



### ఎమ్మెల్సీ ఇంటి ముందు...

## భార్యా పిల్లల ఆందోళన

**దువ్వాడ శ్రీనివాస్ అక్రమ సంబంధాలపై నిరసన**

**తన భార్య వాణి తీరుపై మండిపడ్డ శ్రీనివాస్**

శ్రీకాకుళం ఆగస్ట్ 10(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో ఓ ఎమ్మెల్సీ కుటుంబ వ్యవహారం ఇప్పుడు రచ్చ చేస్తోంది. వ్యక్తిగత వివాదాలు కాస్తా రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అక్రమ సంబంధాలు, -వివరాలు2లో



## బ్రెజిల్ విమాన ప్రమాదంలో.. 61మంది దుర్మరణం

న్యూఢిల్లీ ఆగస్ట్ 10(నిఘా న్యూస్) బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. సావోపాలో వద్ద ఓ విమానం అదుపు తప్పి కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 61 మంది ప్రాణాలు కోల్పోయారు. సోషల్ వీరిడియాలో ఈ ప్రమాద దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. గాల్లో అదుపు తప్పి చక్కర్లు కొట్టిన విమానం ఒక్కసారిగా కూలి పోయింది. భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఘటనా స్థలానికి పక్కనే ఇళ్లున్నాయి. వాటి వెనకాల చెట్ల పొదల్లో కూలిపోయింది. విమానంలో ఉన్న వాళ్లలో ఒక్కరు కూడా ప్రాణాలతో లేరని అధికారులు వెల్లడిరచారు. ఈ ప్రమాదంలో ఓ ఇల్లు ధ్వంసమైనట్టు తెలిపారు. స్థానికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాకియో లూలా డా సిల్వా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ ఓ నిముషం మౌనం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై స్పందించింది. కాస్కావెల్ నుంచి టేకాఫ్ అయిన విమానం విన్హెడో టౌన్‌లో ప్రమాదానికి గురైనట్టు వెల్లడిరచింది. అయితే ఈ ప్రమాదానికి కారణమేంటన్నది మాత్రం ఇంకా తెలియలేదని వివరించింది. విచారణ జరుగుతోందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. ప్రస్తుతానికి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పుతోంది. ప్రమాదానికి ముందు చేసిన ట్రాకింగ్ ప్రకారం విమానం 4,100 అడుగుల ఎత్తులో ఉంది. సావోపాలోకి వచ్చే సమయంలోనే ఇలా కుప్ప కూలిపోయింది. ప్రత్యక్ష సాక్ష్యులు ఈ ప్రమాదాన్ని తలుచుకుని వణికిపోతున్నారు. కొంచెంలో పెను ప్రమాదం తప్పిందని, లేకపోతే విమానం నేరుగా తమ ఇళ్లపై పడిపోయేదని వివరిస్తున్నారు. ఈ శబ్దం వినగానే ఒక్కసారిగా గుండె ఆగి పోయినట్టుగా అనిపించిందని అంటున్నారు. ఈ శబ్దం విన్న వెంటనే చాలా మంది బయటకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇళ్ల వెనకాలే పొదల్లో విమానం పడిపోవడాన్ని చూసి షాక్ అయ్యారు.

## గూగుల్ ప్రతినిధులతో రేవంత్ చర్చలు

మొదటి పేజీ తరువాయి...

వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వంద లాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

## వయనాడ్ బాధితులకు ప్రధాని భరోసా

మొదటి పేజీ తరువాయి...

విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో వీరికి అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు, సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు తగ్గిన వరద

మొదటి పేజీ తరువాయి...

క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. శ్రీశైలం పది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్‌కు 2,69,280 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకుగాను ప్రస్తుతం 201.588 టిఎంసిలుగా నమోదయింది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి హంద్రీనీవా సుజల స్రవంతికి (ముచ్చుమర్రి)కి 1203 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 25,000 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1020 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమ గట్టు భూగర్భజల విద్యుత్తు కేంద్రంలో 37,540 క్యూసెక్కుల నీటితో 16.649 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. 29,888 క్యూసెక్కుల నీటితో 15.215 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేస్తూ దిగువ సాగర్‌కు 67,428 క్యూసెక్కులు, పది గేట్లతో కలుపుకొని 2,36,708 క్యూసెక్కులన్నిటిని విడుదల చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఇంటి ముందు భార్యా పిల్లల ఆందోళన

మొదటి పేజీ తరువాయి...

ఫ్యామిటీ గొడవలు రచ్చకెక్కాయి. ఇంటిముందు భార్యా పిల్లల ధర్నా, ఆందోళనతో వార్త ఒక్కసారిగా దుమారం రేపింది. ఇంట్లో ప్రియురాలు, ఆ పక్కింట్లో ఇల్లాలు అన్నట్లుగా దువ్వాడ వ్యవహారం దుమారం రేపింది. ఈ విషయంపైనే శ్రీనివాస్ ఇంటి ముందు ఆయన భార్య, కుమార్తెల నిరసన వ్యక్తం చేస్తున్నారు. భార్య, కూతుళ్లని చూసి ఇంటి గేటు వేసుకుని లోపలే ఉన్న దువ్వాడ శ్రీనివాస్‌ను ఆయన కుటుంబ సభ్యులు నిలదీశారు. తన భర్త వివాహేతర సంబంధం కారణంగా పరువు పోతోందని భార్య వాణి ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, ఒక మహిళ కారణంగా తమ తండ్రి తమకు దూరంగా ఉంటున్నారని ఆయన కూతురు హైందవి ఆవేదన వ్యక్తం చేస్తోంది. అయితే, ఈ వివాదానికి కారణమైన మాధవి.. దువ్వాడ వాణిపై తీవ్ర ఆరోపణలు చేయగా.. వాణి తిరగి ఎదురు సమాధానం ఇచ్చింది. కుటుంబాలను కూల్చే బాపతు మాధవి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇతరుల జీవితాతల్లో ప్రవేశించి.. కుటుంబాలను నాశనం చేయడమే మాధురి పని అని విమర్శించారు. తమ జీవితంలోకి రాకముందు అనేక మంది జీవితాలను ఇలాగే నాశనం చేసిందని వాణి ఆరోపించారు. శ్రీనివాస్, మాధురి తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి అబద్దాల వీరీద అబద్దాలు చెబుతున్నారని వాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే దువ్వాడ వాణి తనను ట్రాప్ చేసి, తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుందని మాధురి ఆరోపించింది. శ్రీనివాస్‌తో స్నేహంగా ఉండేదానని చెప్పుకొచ్చింది. ఎమ్మెల్యే టికెట్ కోసం దువ్వాడ వాణి తను బ్యాడ్ చేసిందని మాధురి ఆరోపించింది. అవిడ చెబుతున్నవన్నీ అబద్దాలేనని అన్నారు. తమ మధ్య ఇల్లీగర్ రిలేషన్ లేదని చెబుతోంది. మరోవైపు భార్య వాణి తీరును దువ్వాడ శ్రీనివసాస్ వ్యతిరేకిస్తున్నారు. ఏ రంగంలో తాను ఎదిగినా అందులో దాన్ని లాక్కునే దువ్వాడ వాణికి తనపై మొదటి నుంచి ద్వేషం ఉందని తీవ్ర విమర్శలు చెప్పుకున్నారు. తన భార్య అని ఎక్కడా చెప్పని దువ్వాడ శ్రీనివాస్ తన భార్యగా ఆమె చెప్పుకుంటోందని అంటూ విమర్శలు చేస్తూ వచ్చారు. తన భార్యగా చెప్పుకొనే వాణి అంటూ ఎదురు దాడి ప్రారంభించారు. పాతికేళ్లుగా రాజకీయాల్లో ఉన్న తాను ఎప్పుడూ అక్రమాలు చేయలేదని ప్రజల కోసమే పని చేశాను అన్నారు. ఓడినా గెలిచినా తనకు ప్రజల శ్రేయస్సే ముఖ్యమని వివరించారు. ఎన్నికల ముందు నుంచి మొదలైన తన కుటుంబ వివాదం ఇప్పుడు మరింత రచ్చ కెక్కిందన్నారు. తానేవీరీ స్థితిమంతుడిని కానని, ప్రజలకు ఎంతోకొంత సాయం చేయాలని రాజకీయాల్లోకి వచ్చానన్నారు. రాజకీయాలను కుటుంబాన్ని ఏనాడు నిర్లక్ష్యం చేయలేదన్నారు. భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలను అల్లారు ముద్దుగా పెంచానన్నారు. వారికి వైద్యవిద్యను అందించాని వివరించారు. పెళ్ళైన మొదటి నుంచే తనపై వాణి అసూయ ద్వేషం పెంచుకున్నారని శ్రీనివాస్ అన్నారు. రాజకీయాలనే కాదు, లాభాల్లో ఉన్న తన వ్యాపారాలను లాక్కునేందుకు కూడా ఆమె పేరు వీరీద రాయించేందుకు కూడా ఒత్తిడి చేశారని గుర్తు చేశారు. నిత్యం తనను ఎన్నో రకాలుగా వేధించారని ఆరోపించారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసి కుమార్తెల మెదళ్లులో వాణి విషం నింపారని ఆరోపించారు ఇప్పుడు వాళ్లే తనపై తిరుగుబాటు చేసేలా చేసి ఘనత వాణిదేనన్నారు. 2019 ఎంపీ ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా ఫ్యామిలీని మరికొందరి ప్రోత్సహించి తన ఓటమికి వాణి కారణయ్యారని ఆరోపించారు దువ్వాడ. ఓ సందర్భంలో తనపై డంబెల్‌తో దాడికి యత్నించిందన్నారు. ఆ టైంలో తాను తప్పించుకో బోయే క్రమంలో కింద పడి కాలు విరిగిపోయిందన్నారు. ఆ ఎన్నికల్లో కాలికి కట్టుతోనే ప్రచారం చేశానన్నారు. టెక్కలి టికెట్ విషయంలో కూడా చాలా చర్చలు జరిగాయన్నారు శ్రీనివాస్. దువ్వాడ శ్రీనివాస్‌కు టికెట్ ఇస్తామని జగన్ చెప్పడంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని వాణి బెదిరించారని అన్నారు. అప్పుడు తన రాజకీయ జీవితాన్ని ఫణంగా పెట్టి టికెట్ కూడా ఇచ్చానని అన్నారు. అయితే ఆమెను అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత పార్టీ గ్రాఫ్ పడిపోవడంతో అధినాయకత్వం మళ్లీ తనకే టికెట్ కేటాయించదన్నారు దువ్వాడ శ్రీనివాస్.

## తెల్ల రేషన్ కార్డులు ఇప్పట్లో లేనట్టేనా

మొదటి పేజీ తరువాయి...

అంశంపై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు. రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం కొత్త రేషన్ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ హాజరయ్యారు.తెల్లరేషన్ కార్డుల పంపిణీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రావిరీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీలో లబ్దిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పనలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రివర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రావిరీణ ప్రాంతాల్లో రూ.లక్ష వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక 7.5 ఎకరాల లోపు భూమి ఉన్నవారినే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారినే అర్హులుగా నిర్ణయించాలని సూచించారు. అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని ఉపసంఘం నిర్ణయించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేఖలు రాసి సూచనలు తీసుకోవాలని నిర్ణయించింది. రెండు రాష్ట్రాల్లో రేషన్ కార్డులున్న వారికి ఆప్షన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సక్సేనా కమిటీ సిఫారసులను రేషన్ కార్డుల మంజూరుకు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులుండగా పెండిరగులో 10 లక్షల దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.

## అసెంబ్లీలో గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిన ఘనుడు

మొదటి పేజీ తరువాయి...

రూ.14లక్షల కోట్ల అప్పులున్నాయని, అయినా సంపద సృష్టిస్తానని, హావిరీలకు గ్యారెంటీ నాదే అని పదే పదే చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చాక రాష్ట్రం బాధ్యత ప్రజల దంటూ నైజాన్ని బయటపెట్టారు. ఇచ్చిన హావిరీల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పచ్చి మోసం కాదా చంద్రబాబూ ప్రమాణస్వీకారం చేసిన తొలి క్షణంనుంచే వీరీరు ప్లేటు ఫిరాయించారు. ఖజానా ఖాళీ అయిపోయిందంటూ తప్పుడు శ్వేతపత్రాలు జారీచేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. అప్పులకు వడ్డీలు కట్టాలి, అవి కట్టడానికే డబ్బుల్లేవు అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ లేని అప్పులు ఉన్నట్టుగా, వాటికి లేని వడ్డీలు కడుతున్నట్టుగా పదే పదే మాట్లాడి ప్రజలను మాయచేసే ప్రయత్నం చేస్తున్నారు. తల్లికి వందనం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఇవ్వలేదు, రైతు భరోసా కింద ప్రతి రైతుకు రావాల్సిన రూ.20వేలు రాలేదు, ఫీజు రియింబర్స్‌మెంట్ కింద రెండు త్రైమాసికాల డబ్బులు పెండిరగ్, వసతి దీవెనా లేదు, సున్నా వడ్డీ లేనే లేదు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అక్క చెల్లెమ్మకూడా నెల రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు జాడే లేదు. ప్రతి ఇంటికీ ఉద్యోగం లేదా రూ. 3వేల నిరుద్యోగ భృతి ఊసే లేదు. చివరకు రూ.20వేలు ఇస్తానన్న మత్స్యకార భరోసా అడ్రస్సే లేదు. పేదలకు అత్యవసరమైన ఆరోగ్యశ్రీ చెల్లింపులు రూ.1600 కోట్లు పెండిరగ్. ఇంటికి వచ్చి పెన్షన్ ఇచ్చే విధానం ఆగిపోయింది. ఇంటికి వచ్చే రేషన్ నిలిచిపోయింది. వాలంటీర్లను మోసం చేశారు, విత్తనాలకోసం రైతులు క్యూలో నిలబడే పరిస్థితిని తీసుకువచ్చారు. పంటలకు ఉచిత బీమా ఎగరగొట్టారు. బడుల్లో టోఫెల్ పీరియడ్ రద్దుచేశారు. విద్యా కానుక కిట్లు పంపిణీ అరకొరగానే, అదికూడా అస్తవ్యస్తం. మధ్యాహ్న భోజనం పథకంలో రోజుకో మెనూ పద్ధతి పోయింది. ఇంగ్లిషు వీరిడియం గాడితప్పింది, బడుల్లో, గ్రామాల్లో పరిశుభ్రత పడకేసింది. లా అండర్ ఆర్డర్ పూర్తిగా గాడితప్పింది. రెడ్‌బుక్ రాజ్యమేలుతోంది. రాష్ట్రం మూడు హత్యలు, ఆరు విధ్వంసాలుగా వర్ధిల్లుతోంది. మహిళలకు రక్షణే లేదు. దిశయాప్ అటకెక్కింది. రెండున్నర నెలల్లోనే ప్రజలను ఇంతలా దగా చేస్తారా చంద్రబాబూ ఎన్నికలకు ముందు రూ.14 లక్షల కోట్ల మేర రాష్ట్రం అప్పులపాలైందని, శ్రీలంక అయిపోయిందని, ఆర్థిక విధ్వంసం జరిగిందని వీరీరు ఊరూరా విష ప్రచారం చేశారు. అయినా సరే అపార అనుభవం ఉంది, నన్ను మించినవారు లేరు, అమలు చేసే బాధ్యత నాదీ అని, సూపర్ సిక్స్ అంటూ సూపర్ టెన్ అంటూ చాలా చాలా వాగ్దానాలు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అప్పులు రూ.10 లక్షల కోట్లు అంటున్నారు. అదికూడా అసత్యమే అయినా సాక్షాత్తూ గవర్నర్‌తో అసెంబ్లీలో ఇలాంటి అనేక అవాస్తవాలను చెప్పించారు. నిజాలు ఏంటంటే రాష్ట్ర ప్రభుత్వం రుణాలు, విద్యుత్ కంపెనీల రుణాలతో కలిపి, గ్యారంటీ రుణాలు, నాన్ గ్యారంటీ రుణాలు ఇవన్నీ జూన్ 2024నాటికి ఉన్న మొత్తం అప్పులు అక్షరాల రూ.7,48,612కోట్లు. ఇందులో 2019లో వీరీరు దిగిపోయేనాటికి ఉన్న అప్పులు రూ.4,08,170 కోట్లు. దీనికిపైన ఉన్నవి మాత్రమే మా హయంలో చేసిన అప్పులు. వీరీ హయాంలో అప్పుల వృద్ధిరేటు (సీఏజీఆర్) 21.63శాతం అయితే, కోవిడ్ కారణంగా ఆర్థిక వ్యవస్థలో మహా సంక్షోభం వచ్చినా, మా హయాంలో అది కేవలం 12.9 శాతం. ఈ వాస్తవాలన్నింటినీ కూడా గవర్నర్ కు లేఖ రూపంలో తెలియజేశాం. అందులో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు, ఆర్‌బీఐ నివేదికలు, కాగ్ లెక్కలలాంటి ఆధారాలతో కూడిన సమగ్ర వివరాలు ఉన్నాయి. ఇకనైనా రాష్ట్రంలో హత్యలు, విధ్వంసాలను ఆపేసి, అబద్ధపు లెక్కలతో ప్రజలను మోసం చేయడం మాని, సూపర్ సిక్స్ సహా ఇచ్చిన హావిరీలను తూ చా తప్పక అమలు చేయండి. ఇప్పటికే దిగజారిన పాలనను గాడిలో పెట్టండి అంటూ హితవు పలికారు.

## బీఆర్‌ఎస్ కొమ్ముగాసిన ఐఏఎస్‌లకే కాంగ్రెస్ పోస్టింగులు

మొదటి పేజీ తరువాయి...

లేదన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా అంటూ ప్రశ్నించారు. కోర్టు అంశాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదని చెప్పారు. రాష్ట్రంలో నిజాయితీగా పనిచేసే ఐపీఎస్ లకు ఇప్పటికీ పోస్టింగ్ ఇవ్వకపోవడం విడ్డూరమన్నారు. బిఆర్‌ఎస్ కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ పోస్టింగులు ఇస్తునారని చెప్పారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పాలనకు మధ్య పెద్దగా తేడా ఏవిరీలేదని, అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని బండి సంజయ్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని చెప్పారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడి కోసమే అమెరికా వెళ్లారనటం సరికాదని బండి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. అసదుద్దీన్ ఓ వైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని విమర్శించారు. సవరణ బిల్లు ఆమోదం పొందితే అన్ని విషయాలు బయటికి వస్తాయని విరించారు. వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా అని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారని, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే, వాస్తవాలన్నీ బయటకు వస్తాయన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ ఎవరనేది జాతీయ అధ్యక్షుడు నడ్డా డిసైడ్ చేస్తారని అన్నారు. అధినాయకత్వం నిర్ణయమే పార్టీకి శిరోధార్యమని చెప్పారు.కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలయ్యాయని.. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు.ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా, వదులుకుంటారా అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. హైకమాండ్ ఎవరిని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా నియమిస్తే వారి నేతృత్వంలో పని చేస్తామన్నారు.

## తెలంగాణలో టీడీపీ పదవుల రద్దు

హైదరాబాద్ ఆగస్ట్ 10(నిఘా న్యూస్) తెలుగు ప్రజల కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని, తెలంగానలోనూ పార్టీ బలోపేతం కావాల్సి ఉందని టిడిపి అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ముఖ్య నేతలతో చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. తెలంగాణాలో పార్టీ పునర్నిర్మాణం పై చర్చ జరిగింది., ప్రస్తుతం ఉన్న పార్టీ పదవులు అన్ని రద్దు చేసినట్లు, రాష్ట్ర నూతన అధ్యక్ష ఎన్నికకు త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం చేపట్టాలని చంద్రబాబు సూశించారు. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తెచ్చేలా పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ అందరినీ చూడడానికి ఇక్కడికి వచ్చాను. ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క సారే వచ్చాను. మరోసారి ఇక్కడ అందరినీ కలిసి రెండు గంటలు గడుపుదామని వచ్చాను. ఇక్కడ వచ్చిన తరువాత నాకు ఇచ్చిన ప్రతి అప్లికేషన్ తీసుకున్నాను. ఇక్కడ పార్టీ నీ మరోసారి బలోపేతం చేయాలని అందరూ కోరుకుంటున్నారు. ఇక్కడ పార్టీలో పని చేయడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారు. వారందరి కోసం పార్టీ బలపర్చాలని అనుకుంటున్నాము.. పార్టీ ఎలా బలపర్చాలనేది ఆలోచన చేస్తున్నాము.. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితిలో ఇక్కడ అధ్యక్షున్ని పెట్టలేదు.. ఇక్కడ గత రెండు ఎన్నికలకి దూరంగా ఉన్నాము.. ఊహా జనిత ప్రశ్నలకు సమాధానం చెప్పాను..పార్టీ ని ఎలా బలోపేతం చేయాలని, ప్రజలకు ఎలా సేవలు అందించాలి అనేది ఆలోచిస్తునాం.. తెలుగు ప్రజల కోసం నిరంతరం పని చేసిన పార్టీ టీడీపీ. ఆంధ్రపదేశ్ లో వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దానిని దారిలోకి తెచ్చుకోవాలి. తెలంగాణలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. తెలుగు ప్రజల మనోభావాల కోసం పని చేస్తాము. ఇప్పుడు ఏపీలో ఆలయాలపై దాడులు జరగడం లేదు. గత ప్రభుత్వంలో ఆలయాలపై దాడి చేసిన వారిని పై చర్యలు తీసుకుంటాం. తెలంగాణలో తెలుగు జాతి ఎదగాలి. విజన్ 2047 కోసం పనిచేస్తాం. 2047 వరకు ప్రపంచంలో ఉన్న తెలుగు వారు ఉన్నత స్థాయిలో ఉండేలా చేయడం నా లక్ష్యం. ఆ రోజు 2024 అని మాట్లాడితే నన్ను 420 అన్నారు. సెల్ ఫోన్ గురుంచి మాట్లాడితే నన్ను హేళన చేశారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాలు టెక్నాలజీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతాయని ఆయన అన్నారు. అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల చరిత్రను... నేటి తరానికి అందించాలి

బాపట్ల ఆగస్ట్10 (నిఘా న్యూస్) రాజధాని అమరావతిలో మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం ఏర్పాటు చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జాగర్ల మూడిలో మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.. చీరాల రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వెంకయ్య నాయుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ నిస్వార్థ సేవా మూర్తి మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి. దాతృత్వం, మానవత్వం, పాలన దక్షత, స్నేహ సౌరభం కలిగిన వ్యక్తి కుప్పుస్వామి. అన్నదానం కన్నా విద్యా దానం గొప్పదని చెప్పిన మహనీయుడు. అలాంటి వారి గురించి నేటి తరాలకు తెలియాలి. అమరావతిలో వారి చరిత్రలతో మ్యూజియం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు సైతం పల్లెల వైపు చూడని సమయంలో గ్రామాల అభివృద్ధికి వారు కృషి చేశారు. రాజకీయ నాయకులకు సానుకూల దృక్పథం ఉండాలి. గత ప్రభుత్వంలో ఏపీ అసెంబ్లీలో బూతులు మాట్లాడారు. అలాంటి వారికి బూత్‌లో ఓట్లు వేయకుండా ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలి. రాజకీయాల్లో నేను ఒక్కటే మార్గం ఒక్కటే పార్టీలో ముందుకు సాగాను. పిల్లలందరూ అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మలతో గడిపే విధంగా తల్లిదండ్రులు పోత్సహించాలి. అలా చేస్తేనే వారికి మన సంప్రదాయాలు, విలువలు తెలుస్తాయి. నా చిన్నతనంలోనే మా అమ్మ గేదె పొడిచి చనిపోయారు. అమ్మమ్మ, తాతయ్యల వద్దే లోకజ్ఞానం నేర్చుకున్నా తాతతో కలిసి పొలం పనులకు వెళ్లేవాడిని వ్యవసాయం మన సంస్కృతి, సంప్రదాయం అని తెలిసేలా పిల్లలను తీర్చిదిద్దాలని అన్నారు.ం

## గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికి నిధుల విడుదల

మొదటి పేజీ తరువాయి...

అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన పొన్నం. ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్నవారికి రుణమాఫీ జరిగిందన్నారు. వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్నా అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని మంత్రి సూచించారు. వీరికు కావాల్సిన పథకాలపై దరఖాస్తు చేసుకున్న నుంచి బ్యాంక్ లోన్ల వరకు అన్ని ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలన్నారు. ఈ క్రమంలో వారం రోజుల్లో రూ.2లక్షల వరకూ రైతు రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. వ్యవసాయంలో మంచి లాభాలు ఆర్జించాలంటే సంప్రదాయ పంటలకు భిన్నంగా వాణిజ్య పంటలు వేయాలని రైతులకు సూచించారు. అధిక ఆదాయం పొందేందుకు భిన్నమైన పంటలు ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు.

## సుప్రీం తీర్పును అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

మీడియాతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్‌షా పాత్ర ఎంతో ఉంది. ప్రధాని, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి. వెంటనే అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేశా. సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు సీఎంలు వెంటనే స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్వాగతిస్తున్నట్లు చెప్పారని మందకృష్ణ మాదిగ అన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం జరిగిన టీడీపీ పోలిట్‌బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని సంతోషం వ్యక్తం చేశారు. ఆయనను కలిసి ధన్యవాదాలు తెలుపుతామన్నారు. విదేశీ పర్యటన నుంచి రాగానే సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి ధన్యవాదాలు చెబుతామని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. కాగా మందకృష్ణ మాదిగ శుక్రవారం రాత్రి ఢల్లీలో ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలిసారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వారిని కలిసారు. దాదాపు 30 నిమిషాలపాటు ప్రధానితో భేటీ అయిన మందకృష్ణ ఎస్సీ వర్గీకరణకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, మంద కృష్ణను ఆప్యాయంగా పలకరించి హత్తుకున్న ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు.



రామాంతపూర్ డివిజన్ సత్యానగర్ కాలనీలో దత్తత్రేయ సాయిబాబా ఓంకారేశ్వర గణపతి, నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు సూరం శంకర్ జహంగీర్ బోసాని పవన్ మహేందర్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, జాన్ అనంద్, టోనీ, అలయ కమిట్టి సభ్యులు జయలక్ష్మి ఫౌండర్ విశ్వానాందాం ప్రెసిడెంట్ నరసింహ సెక్రటరి చందు జాయింట్ సెక్రటరి బాలకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

*-రామంతాపూర్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):*

## సేవా భావంతో అనాధలకు చేయూత



**భైంసా, అగస్ట్ 10 (నిఘా న్యూస్):** భైంసా పట్టణానికి చెందిన మల్లుల్కర్ యోగేష్ అనే యువకుడు ఐక్యత సేవా బృందం అనే సంస్థ ద్వారా అతి చిన్న వయసులోనే సేవా భావాన్ని అలవర్చుకొని నిరుపేదలకు, అనాధలకు, అభాగ్యులకు ఆహారం, నిత్యవసర వస్తువులను అందజేస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. అంతేకాకుండా రక్తలేమితో బాధపడుతున్న ఎంతోమంది రోగులకు తన ఐక్యత సేవా సమితి బృందంలోని సభ్యుల సహకారంతో రక్తనిధి కేంద్రాలకు వెళ్లి ఉచితంగా రక్తాన్ని అందజేస్తూ రక్తదాతగా ఆపద్బాంధవునిగా నిలిచాడు.

## ఎంఏ లతీఫ్ సేవలు వెల కట్టలేనివి: ముజాహిద్



**నిర్మల్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మైనార్టీ ఇంచార్జీ ఏం.ఏ.లతీఫ్ సేవలు వెలకట్టలేనివని తెలంగాణ ఏక్తా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఏక్తా సొసైటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుల,మత విబేధాలు లేకుండా ఏం.ఏ లతీఫ్ పేద ప్రజలకు సేవలు అందించడం శుభ పరిణామం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేశారని అన్నారు. మరింత సేవలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ సాజిద్, జూబెర్, అమన్, అజహర్,అఫ్రోస్ పాషా ఖాద్రి, వాజిద్,షేక్ మౌలానా నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ గా పప్పుల నిర్మల



**కారేపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం, పేరుపల్లి గ్రామానికి చెందిన పప్పుల నిర్మల అంబేద్కర్ సేన ఉభయ రాష్ట్రాల జిల్లా కన్వీనర్ సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమిస్తూ అంబేద్కర్ సేన ఆల్ ఇండియా కార్యదర్శి రెడ్డిమాల శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కన్వీనర్ గా నియమించబడ్డ పప్పుల నిర్మల శుక్రవారం కారేపల్లిలో మాట్లాడుతూ తన విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని అంబేద్కర్ సేన ఆదేశాల మేరకు నడుచుకుంటానని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా నడుచుకుంటానని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రయోజనం కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు.

## స్నేహితురాలికి ఎస్ఎస్ సి మిత్రుల సాయం



**మోత్కూరు, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మందుల నాగమణి అరుదైన వ్యాధితో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మోత్కూరు ఉన్నత పాఠశాల 2006-07 సం.ఎస్.ఎస్.సి.బ్యాచ్ స్నేహితులు ఆపన్న హస్తంగా రూ.40 వేలు శుక్రవారం నాగమణిని కలిసి అందజేశారు. ఆమెతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గద్దం సునీల్, జెల్ది గణేష్,చుక్క అశోక్,కూరెళ్ల విష్ణు,ఎడ్ల తిరుమలేష్,కంచర్ల క్రాంతికుమార్ రెడ్డి,కూరెళ్ల నాగరాజు,బందెల రవి, మెంట పరశురాములు, లోడె మధు,చింత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 75 కోట్లతో చిలుకా నగర్ అభివృద్ధి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల



**చిలుకా నగర్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా లు ముఖ్య అతిథులుగా విచ్చేసి డివిజన్ లోని పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. డివిజన్లోని బ్రహ్మంగారి ఆలయం నుండి మల్లికార్జున్ నగర్ వరకు, చిల్కానగర్ మర్రిచెట్టు నుండి శివాలయం వైపు సుమారు 54 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత మూడున్నర సంవత్సరాలలో సుమారు 75 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు జరిగాయని, ఆనాటి చిల్కానగర్ కి ఇప్పుడున్న చిల్కానగర్ కి ఎంతో అభివృద్ధి చెందిందని కార్పొరేటర్ బన్నాల గీత టిఆర్ఎస్ పార్టీ సభ్యులందరూ ఐక్యంగా ఉండి డివిజన్లోని అన్ని ప్రాంతాలలో ఎటువంటి సమస్య లేకుండా తమ దృష్టికి తీసుకువచ్చి పనులు పూర్తి చేస్తున్నందుకు వారిని అభినందించారు. డివిజన్ కార్పొరేటర్ గీతా మాట్లాడుతూ డివిజన్ లోని కొన్ని ప్రాంతాలలో సీవరేజ్ పైప్ లైన్ వేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో అవన్నీ దశలవారీగా పనులు పూర్తి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు వి.బి.నరసింహ ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, సీనియర్ నాయకులు వాస్ పిట్టల నరేష్ చీర్యాల శ్రీనివాస్, మాస శేఖర్, నర్సింగ్ రావు, పండ్ల కిషన్, మహమూద్, ముద్దం శ్రీనివాస్, గూడూరు రమేష్, అల్లిబిల్లి మహేందర్ యాదగిరి, పోచయ్య, బాలు షఫీ, హనీఫ్ గౌస్ శంకర్, అశోక్ చారి, జిల్లాల ప్రవీణ్ బాలేందర్, కుమార్ నర్సింగ్ నేత, సుందర్, పాపి రెడ్డి, బాబు,ప్రసాద్ చారి నరసింహ చారి,కిరణ్, ఆటో బాలు సుభద్ర, ఆండాలు శైనాజ్, అనసూయ లక్ష్మి, సత్యవతి ఉమా శారద బస్తీ వాసులు పాల్గొన్నారు.

# రైతు సంఘం విరాళాల సేకరణ



**కడప, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో 400 మందికి పైగా మృత్యువాత పడ్డారని, వందలాది మంది గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని బాధిత ప్రజలకు జరిగిన నష్టం పూడ్చలేనిదని ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కేరళ వరద బాధితులకు అండగా నిలించేందుకు కడప నగరంలో రైతు బజార్ లక్ష్మీ రంగా సర్కిల్ పరిసర ప్రాంతాలలో ప్రజల నుంచి రూ.4015 రూపాయలు విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన కేరళ ప్రజలకు ప్రజలంతా అండగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి పూర్తిస్థాయి నిధులు అందించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య. కేరళ రాష్ట్రానికి సంఘీభావంగా విరివిగా ఆర్థిక సహకారం అందజేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలంతా బాధితులకు ఉదారంగా విరాళాలిచ్చి సంఘీభావాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రామ్మోహన్ నగర అధ్యక్షులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు రాంచంద్రరావు



### సిపిఐ నేతల నివాళి

**ఖమ్మం, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర ఇంచార్జిగా, కోశాధికారిగా సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించిన డివిస్ రాంచంద్రరావు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు.రాంచంద్రరావు శనివారం మృతి చెందగా ఆయన సంతాప సభను స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో నిర్వహించారు.సభకు ముందు రాంచంద్రరావు చిత్ర పటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంతాప సభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ చివరి మజిలీలోను ఆయన సిఆర్ ఫౌండేషన్ లో గడిపారని తాను బతికి ఉన్నంత కాలం పార్టీ కార్యకర్తగా ఉన్నారని తదనంతర మృతదేహన్ని ఏమి చేయాలనే దానిపై పార్టీదే నిర్ణయమంటూ తెలిపిన రాంచంద్రరావు వైద్య కళాశాలకు తన మృత దేహన్ని అందించాలని అంతిమ కోర్కెగా చెప్పారని గుర్తు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి కొండపర్తి గోవిందరావు జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు పోటు కళావతి మహ్మద్ సలాం, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, ఇటికాల రామకృష్ణ, నూనె శశిధర్ ఏనుగు గాంధీ, బోడా వీరన్న, సురేష్ బాబు చానా మంకెన కృష్ణ మేకల రవి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శివశంకర్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**నల్లకుంట, ఆగస్ట్ 10 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి దివంగత పుంజాల శివశంకర్ 95వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం అంబర్ పేట నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్ ఆధ్వర్యంలో నల్లకుంట తిలక్ నగర్ లో జరిగిన ఈ వర్ధంతి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని దివంగత శివశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా, కేంద్ర మంత్రిగా శివశంకర్ కాంగ్రెస్ పార్టీకి, పేద ప్రజలకు చేసిన సేవలను నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి అజయ్, సీనియర్ నాయకులు రామ్మోహన్,మధు,మహేష్ యాదవ్ సిహెచ్ మురళి మధుసూదన్ రెడ్డి, కె.ప్రభుదాస్,నాని రమణారెడ్డి, కౌడూరు గోవర్ధన్ రెడ్డి, గుండె రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



గోకవరం రోడ్డులో శ్రీ సత్య లక్ష్మి ఆర్టికల్స్ షాపు శనివారం ఉదయం జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, రుచి నాగేంద్ర చౌదరి, బచ్చుల సుధీర్, నాండ్ల చిరంజీవి, పీలా మహేష్, తోలుగంటి ప్రవీణ్ రెడ్డి, కురుమల్ల నాగేశ్వరరావు, మారిశెట్టి రాధా, కొండ్రోతు శ్రీను, పలివెల యేసు రాజు నాగిరెడ్డి అనిల్, వాకా గోవింద్ రెడ్డి, దేగల సత్తిబాబు, అల్లు అంజిబాబు కోడూరి రమేష్, కింగం రామకృష్ణ, చెలికాని హరిగోపాల్, ముక్క పాలు బాబు ఎండి కాజా అమ్మ ఆర్ట్స్ శేఖర్, తుమ్మల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

*-గోకవరం, ఆగస్టు 10 (నిఘా న్యూస్):*

## బోనాల చెక్కులు పంపిణీ



**ఉప్పల్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** బోనాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయాల నిర్వాహకులకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఉప్పల్ లో శనివారం ఆయన ఆలయాల నిర్వాహకులకు చెక్కులను అంద చేశారు. కార్యక్రమంలో ఈవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు వెంకట్ గౌడ్ నివాళులు



**ఇల్లందు, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ 4 వ వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ ఆజాం తల్లి స్వర్గస్తులైనారు. అలానే 16 వ వార్డ్ కు చెందిన హీరాలాల్ 13వ వార్డ్ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన గాడేపల్లి మరియమ్మ స్వర్గస్తులైన సమాచారం తెలుసుకున్న ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, దండు సారయ్య (సారిక) వాళ్ల గృహానికి వెళ్లి పార్థివ దేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించి వాళ్లకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ టీం సభ్యులు స్వామి నాయక్ శివ రాజు కంది సదానందం పాలడుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాపై అవగాహనా సదస్సు




**మాడుగల, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మాడుగుల గదబురు గ్రామంలో శనివారం గంజాయి నాటు సారా నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక న్యాయవాది శ్రీనాథ ప్రసాద్ మాట్లాడుతూ గంజాయి నాటు సారా ఆరోగ్యానికి మంచిది కాదని అలాగే సుమారు ఏడు సంవత్సరాల నుండి జీవితకాలం శిక్ష కూడా ఉందని కాబట్టి ప్రజలు ఈ రెండిటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజనుల కోసం మెడికల్ క్యాంపు నిర్వహించారు.

# కారేపల్లిలో లంబాడీల ఐక్యవేదిక సమావేశం

- జిల్లా మహిళా ఇన్చార్జిగా ఝాన్సీ బాయికి నియామకం
- భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాలు నాయక్



**కారేపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని సీతారామ హొటల్లో శనివారం లంబాడీల ఐక్యవేదిక లైవ్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త రమేష్ జాదవ్ గుగులోత్ ఆదేశానుసారం మండల యూత్ వింగ్ ఇన్చార్జి బానోత్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి భద్రాద్రి జోనల్ జిల్లా ల ఇంచార్జి బాలు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లంబాడిల ఐక్యవేదిక భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాలు నాయక్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా లంబాడీల ఐక్య వేదిక పనిచేస్తుందన్నారు. జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఖమ్మం జిల్లాలో అత్యధికముగా గిరిజనులు ఉండడం వలన గిరిజన లంబాడి బిడ్డలంతా ఐక్యమత్యంగా ఉండి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. లంబాడి బంజారా భాషను రాష్ట్ర భాషగా గుర్తించాలని, దేశంలోనే లంబాడి భాషకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు. లంబాడీలు జరుపుకునే గోర్ ధర్మ పండగలైనా సేవాలాల్ మహారాజ్ జయంతి, సీత్లా పండుగ, తీజ్ పండుగలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలవు దినాలుగా ప్రకటించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లైవ్ నివేదిక పై భవిష్యత్ లో చేయబోయే కార్యక్రమాలకు యువత అండగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో లంబాడి ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాలపై యువత విస్తృతంగా భాగస్వాములు అవ్వడంపై అవగాహన కలిగించి వారిని జాతి పునర్నిర్మాణంలో బాగాస్వాములను చేసే విధంగా జిల్లా నియోజకవర్గ, మండల కోఆర్డినేటర్లు, ఇన్చార్జిలు బాధ్యతలు చేపట్టాలని కోరారు. అనంతరం లంబాడిల ఐక్యవేదిక లైవ్ నియామక పత్రాలను ఖమ్మం జిల్లా, వైరా నియోజకవర్గం, కారేపల్లి మండల కోఆర్డినేటర్లు, ఇన్చార్జిలకు భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాలు నాయక్ అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి భూక్య రమేష్ నాయక్, జిల్లా మహిళా విభాగం ఇన్చార్జి భూక్య ఝాన్సీ బాయి, వైరా నియోజకవర్గ ఇన్చార్జి వాంకుడోత్ గాంధీ నాయక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ గుగులోతు శ్రీను నాయక్, నియోజకవర్గ సాంస్కృతిక కార్యదర్శి వాంకుడోత్ శ్రీను నాయక్, కారేపల్లి మండల కోఆర్డినేటర్ ఆంగోత్ రవికుమార్ నాయక్, మండల ఇన్చార్జి హట్కర్ రాంబాబు నాయక్, మండల సంయుక్త కార్యదర్శి బాధావత్ నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి పంచాయతీ భరత్ నగర్ కాలనీకి చెందిన ముత్తయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి మాజీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ నాయకులు షేక్ గౌసుద్దీన్ నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కలియుల్లా తోదర రమేష్ సోమందల నాగరాజు పోతయ్య ఎల్లయ్య వినీత్ పాల్గొన్నారు.

*-కారేపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):*

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఉప్పల్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి రోడ్డు విస్తరణ పనులు, 33 కెవి లైన్ల మార్పుల కారణంగా ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఆపరేషన్ ఏఈ.బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కెవి ఐడిఏ అప్పాల్ నుండి 11కెవి దేవేందర్ నగర్, 11కెవి ఎల్ఎన్ నగర్, 11కెవి శిల్పారామం, 11ఎయిర్‌టెల్ మరియు 11కెవి శ్రీకృష్ణ ఫీడర్లపై, జిహెచ్ఎంసి రోడ్డు విస్తరణ పనుల కోసం 33కెవి లైన్లను మార్చడం వల్ల దేవేందర్ నగర్ కాలనీ, లక్ష్మీనారాయణ కాలనీ, డి-మార్ట్ లేన్, టెనెక్స్ పరిశ్రమ, ఎయిర్‌టెల్ కార్యాలయం, ఐ డి ఏ ఉప్పల్ పరిసర పారిశ్రామిక ప్రాంతాలలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. పారిశ్రామికవేత్తలు, విద్యుత్ వినియోగదారులు, వ్యాపారవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



**ఉప్పల్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం డాటర్ పసుమర్తి శేషు బాబు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా కళాకారులూ వినాయక కౌతం జతిస్వరం, శృంగార లహరి, గొల్లభామ ప్రవేశం, ఝేనుత శబ్దం, కృష్ణం కలయసఖి, రామాయణ శబ్దం, శృంగారించుకొని, మండూక శబ్దం, కేదారగోరా తిల్లాన, నగుమోము మొదలైన అంశాలను మనస్విని, శ్రీవిద్య, శ్రీ లక్ష్మి, హరి పూర్ణ మానస, వేద జ్వలిత, నిహారిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం డాక్టర్ పసుమర్తి శేషు బాబు గాత్రం చంద్ర బాల వయోలిన్ ఫణిబాల సహకరించారు. పసుమర్తి రాజా రాజేశ్వరి, డాక్టర్ వెంకట సాంబ మూర్తి ప్రదర్శించి మెప్పించారు.

## యుటిఎఫ్ పతాకం ఆవిష్కరణ



**అనకాపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** నర్సీపట్నం సిఐటియు కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా జిల్లా యుటిఎఫ్ అసో సియేషన్ అధ్యక్షులు పి.గాయత్రి పతాకావిష్కరణ చేశారు. ఆమె మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లొ స్వర్గీయ అప్పారి వెంకటస్వామి దాచూరి రామిరెడ్డి ఆధ్వర్యంలో యుటిఎఫ్ ప్రారంభమైంది. నాటి నుంచి నేటి వరకు అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతుందన్నారు.

## టిడిపి నేతలకు సన్మానం





**తిరుపతి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు మరియు పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి వర్ల రామయ్యను పార్టీ కార్యాలయంలో తిరుపతి టిడిపి బీసీ నాయకులు జగన్నాథం, మిత్ర బృందంతో వారిని మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి తిరుమల శ్రీవారి ప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపామని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ సంద్భంగా టిడిపి బిసి నాయకులు గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం వారితో కలిసి మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పథకాలు పెన్షన్లు ప్రజలకు సకాలంలో చేరవేసి ఆనందంతో సంబరాలు జరుపుకున్నారనీ పేర్కొన్నారు. నామినేటెడ్ పదవులలో అందరికీ సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకల్ప హాస్పిటల్, డాక్టర్.బండ్ల సోమేశ్వర్, కొండా రామారావు, సుబ్రహ్మణ్యం (సుబ్బు) ఆర్టిస్ట్ చంద్ర, కృష్ణమూర్తి, రాజశేఖర్,రజక నాయకులు శంకర్ పాల్గొన్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

# అడ్డగూడూరులో.. మార్వాడీల వ్యాపారాన్ని అడ్డుకుంటాం

- అల్లకల్లోలం అవుతున్న స్థానిక స్వర్ణకారుల జీవితాలు
- అడ్డగుడూర్ స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలి
- స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్థి బాల చారి



**అడ్డగూడూరు, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు స్వర్ణకారుల సంఘం మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కనగంటి సత్యం ముఖ్యఅతిథిగా హాజరైనారు. అదేవిధంగా జిల్లా స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలచారి హాజరై మాట్లాడుతూ అడ్డగూడూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి గ్రామాలలో స్వర్ణకారుల సభ్యులు తమ జీవన ఉపాధి కోసం చిన్నచిన్న పనులు చేసుకొని జీవన ఉపాధిని కొనసాగిస్తున్న క్రమంలో అడ్డగూడూరులో నకిరేకల్ నుంచి వచ్చి అడ్డగూడూరు మండల కేంద్రంలో బంగారం షాపు ఏర్పాటు చేస్తే మండల వ్యాప్తంగా ఉన్నటువంటి స్వర్ణకారులు తమ జీవన ఉపాధి కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి విజయలక్ష్మి పాన్ బ్రోకర్ యజమానితో మాట్లాడిన తర్వాత యజమాని కూడా స్థానిక స్వర్ణకారులను దృష్టిలో పెట్టుకొని తమ షాపును మూసివేసి వీళ్లకు పూర్తి స్థాయిలో సహకరిస్తానే స్వర్ణకారులకు వాతపూర్వకంగా చెప్పడం జరిగింది. ఎందుకంటే స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో జీవన ఉపాధి కోల్పోయి అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్న ఘటన కూడా ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. తక్షణమే అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎలాంటి బంగారం షాపులో కూడా అనుమతించ బోమని మండల కమిటీలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివకోటి సత్యనారాయణ, ఉల్లి వెంకట చారి, మండల అధ్యక్షులు రాజపేట వెంకటరణన చారి,ఉప అధ్యక్షులు తొగటి బ్రహ్మానంద చారి, సహాయ కార్యదర్శి చిత్తోజు లక్ష్మణ చారి,కోశాధికారి శివకోటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో పర్యటించిన కామ్రేడ్ చాడ

**మేడిపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలంలోని భగత్ సింగ్ నగర్ కాలనీ వాసుల నివాస ప్రాంతాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి శనివారం పర్యటించారు. సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు జరిపి పేద గుడిసె వాసులకు కరెంటు మీటర్లు, మౌలిక సదుపాయాల కల్పనకు పోరాటం చేసి పేదలకు అండగా నిలబడింది. ఇప్పుడు ఉంటున్న ప్రాంతం మార్గము అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉన్నందున అటవీ శాఖ అధికారులతో మాట్లాడి దారిని కూడా కమ్యూనిస్టు పార్టీ పోరాటం ద్వారా సాధించుకోవడం జరిగింది. గుడిసె గుడిసె కు తిరిగి వారి వసతులను, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన పోరాడి ఇళ్ల పట్టాల కోసం, మౌలిక సదుపాయాల కోసం, కోర్టు కేసులను సైతం ఎదుర్కొంటూ పేద ప్రజల పక్షాన ఉన్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. లబ్ధిదారులు, గుడిసేవాసులు పార్టీ సభ్యత్వం కొనసాగిస్తూ పార్టీకి అండగా, పార్టీ ఇచ్చిన పిలుపులకు ఐక్య పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ పర్యటనలో జిల్లా ఇన్చార్జి బాల మల్లేష్ జిల్లా సెక్రటరీ డీ.జీ.సాయిల్ గౌడ్, బి కే ఎం యు మండల కార్యదర్శి కాసోజు మహాలక్ష్మి, మేడిపల్లి భగత్ సింగ్ నగర్ వాసులు బి.కే.యం.యు. నాయకులు యాదమ్మ మహేశ్వరి, జ్యోతి, కమలమ్మ, సహదేవు, కమిటీ సభ్యులు,



నాయకులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, జిల్లా కార్యదర్శి అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్ ఏఐవైఎఫ్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్య రంగాన్ని విస్మరించిన పాలకులు



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

**మేడిపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉప్పల్ డిపో లోని పలు కళాశాలల్లో రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 1936ఆగస్టు12న ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్ 89 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. కేంద్రంలో అధికారంలో అన్న బీజేపీ పార్టీ విద్యను కాషాయికరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేసే విధంగా నూతన జాతీయ విద్య విధానాన్ని తీసుకువచ్చిందని, నీట్ పేపర్ లీకేజి జరిగి దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు అన్యాయం జరిగిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. విద్యారంగాన్ని బీజేపీ విస్మరించిందని, తెలంగాణ విభజన హామీలను అమలు చేయక తెలంగాణ విద్యార్థుల పట్ల కక్ష్య పూరితంగా బీజేపీ వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణలో గత పది ఏళ్లలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ విద్యారంగాన్ని అభివృద్ధి చేయక బ్రష్టు పట్టించిందన్నారు. తెలంగాణలో విద్యార్థులు సమస్యలతో సతమత మవుతున్నారు. యూనివర్సిటీలకు వీసీ లను వెంటనే నియమించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, నాయకులు కరుణాకర్, సాయి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల అటెండర్ కు వీడ్కోలు సన్మానం



**మోత్కూర్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుదీర్ఘకాలం అటెండర్ గా పనిచేసి బదిలీపై వెళ్లిన ఎండి ఫరీద్ ను శనివారం కళాశాల ఆవరణలో షటిల్ క్లబ్ క్రీడాకారులు,పూర్వ విద్యార్థులు సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా బదిలీ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఫరీద్ కు పూలమాల వేసి,శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా షెటిల్ క్లబ్ గౌరవాధ్యక్షులు,మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుమారు మూడు దశాబ్దాల పాటు కళాశాల అటెండర్ గా ఫరీద్ అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించారని పేర్కొన్నారు. కళాశాల కుటుంబంగా భావిస్తూ నాలుగో తరగతి ఉద్యోగి అయినప్పటికీ టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ తో కలివిడిగా పనిచేశారని మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. షటిల్ క్రీడాకారులకు గ్రౌండ్ లో అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ క్రీడాకారులతో ఫరీదు మమేకమయ్యారని అభినందించారు. రూ.75 ల జీతంతో తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి అనేకరకాల అటుపోట్లను ఎదుర్కొన్న నాలుగో తరగతి ఉద్యోగిగా మనో ధైర్యంతో పనిచేశారని కొనియాడారు. షెటిల్ క్లబ్ అధ్యక్షుడు వెలిమినేటి జహంగీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి మద్ది సోమేశ్వర్,కోశాధికారి బయ్యని నరసింహ,పూర్వ విద్యార్థులు క్రీడాకారులు జినుక సైదులు, బరిగల రామచంద్రు, గణ గాని నరసింహ మర్రి అనిల్ కుమార్ కాపర్తి సైమన్ గంధమల్ల సుమన్, పోచం ఉపేందర్, అనబత్తుల వెంకన్న, మందుల కృష్ణ, శివ, చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రావణమాసం పూజలు



**ముధోల్/కుంటాల, ఆగష్టు 10 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని సూర్యాపూర్ గ్రామంలోని ప్రాచీన శివాలయంలో ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించారు. అనంతరం దేవస్థానంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అదిలాబాద్ డిస్టిక్ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ తూర్పుటి వెంకటేష్ దంపతులను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాటి మహేష్, సబ్బిడి గాజేందర్, మేర సంతోష్ ఓడ్నం అనిల్, కుమ్మరి సాయన్న ఆలయ కమిటి సభ్యులు, గ్రామ మాజీ సర్పంచ్ భోజన్న ఉప సర్పంచ్ రాజు సాయి కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏఈ గా ఎంపికైన అశోక్ అభినందించిన గ్రామస్తులు



**కారేపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన రైతు నూనావత్ మోతిలాల్ కుమారుడు అశోక్ కుమార్ ఏ ఈగా ఎంపిక అయ్యాడు. రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీ పరిధిలో ప్రకటించిన ఏ ఈ ఈ పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సెక్షన్ లో విడుదల చేసిన ఫలితాల్లో ఏఈఈ గా నియామకం పొందారు. పేద రైతు కుటుంబంలో జన్మించిన యువకుడు అనునిత్యం శ్రమించి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఆల్రెడీ ఈ యువకుడు ప్రాజెక్టు సైంటిస్ట్ ఇన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓకేన్ టెక్నాలజీలో పని చేస్తున్నాడు. చిన్నతనం నుంచి తండ్రి చెప్పిన బాటలో నడుస్తూ చదువులో సైతం కష్టపడి ఈ స్థాయికి ఎదగడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో చోరీ నిందితుల అరెస్టు




**కుబీర్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీకి పాల్పడ్డ ఇద్దరిని పట్టుకున్నట్లు ఎస్ఐ రవిందర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ఆలయంలో చొరబడి 4 వేల విలువగల గుడి గంట, గ్యాస్ సిలెండర్ను చోరి చేసి ఉదయం బైక్ పై తీసుకెళుతున్న గంటను చోండి గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంబడించి ఇద్దరిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


## కుమ్మరి కుంటలో ఫలహారం బండి ఊరేగింపు





**చిలుకానగర్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ కుమ్మరి కుంటలో శ్రీసాయి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపులో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బండాల గీత, బిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా జరిగిన ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఫలహార బండి ఊరేగింపును జయప్రదం చేసిన పోలీస్ అధికారులకు, నాయకులకు, బస్తీ వాసులకు శ్రీ సాయి అసోసియేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి అసోసియేషన్ అధ్యక్షులు సదానంద చారి, ఉపాధ్యక్షులు నర్సింలు ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ కోశాధికారి భూపతి, కార్యదర్శులు సభ్యులు, కృష్ణ, సత్యనారాయణ, రవి నర్సింగ్ రావు, రమేష్, నరేష్ నాగరాజ్, ప్రమోద్, నాగరాజ్, సాయిలు, శ్రావణ్ కుమ్మరి కుంట వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి శివ శంకర్ జయంతి వేడుకలు



**ముధోల్, ఆగష్టు 10 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని నయాబది చౌరస్తాలో బీసీ రిజర్వేషన్ల ప్రధాత, మాజీ కేంద్ర మంత్రి,మాజీ గవర్నర్ జస్టిస్ పుంజాల శివ శంకర్ 95వ జయంతిని వేడుకలను బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రోల్లా రమేష్ బీసీ సంఘం నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

## పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా మందుల కిరణ్



**అడ్డగూడూర్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నికను శనివారం పాఠశాల ప్రిన్సిపల్ రమా ఆధ్వర్యంలో నిర్వహించారు. పేరెంట్స్ కమిటీ అధ్యక్షునిగా అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన మందుల కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సిర్పంగి బాలకృష్ణ ఉపాధ్యక్షులుగా దప్పు యాదగిరి కార్యదర్శిగా కూరపాటి సుమలత, కమిటీ సభ్యులుగా సంజీవ, బీరయ్య యాదగిరి నరసింహ జనార్ధన్, వసంత ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మందుల కిరణ్ మాట్లాడుతూ నాకు సహకరించిన ప్రిన్సిపాల్ రమా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుండుగల్లులో... అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు, అగస్టు 10 (నిఘా న్యూస్):** గంగవరం మండలం గుండుగల్లులో వెలసివున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో గ్రామస్తులు, నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక అలంకరణలు నిర్వహించి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదేవిధంగా గొర్రెలదొడ్డి గ్రామంలో వెలసి ఉన్న అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సైతం ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి,రాజన్న, హరి, వెంకటేష్ నాయుడు గిరిధర్,బత్తిగౌడ్, రాధాకృష్ణ, జయంత్ కుమార్, సోము, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలి



**వలిగొండ, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి వలిగొండ మండలం ఈరోజు స్థానిక వలిగొండ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బొల్ల బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బీజేవైఎం సెక్రెటరీ మేకల పాండు మాట్లాడుతూ భరతమాత 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి ఇంటిపై మూడు రంగుల జెండాను ఎగరవేయాలని, స్వాతంత్రం పోరాటం కోసం పోరాడిన యోధులను గుర్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లోడ లింగస్వామి, కార్యదర్శి మందుల నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి, జిల్లా బీజేవైఎం కార్యదర్శి రేగురి అమరేందర్, అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు మైసొల్ల హరీష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, కొంత%శీ% శివరంజన్ రెడ్డి, బీజేవైఎం కార్యదర్శి శ్యామల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూప్ ఫౌండేషన్ వార్షికోత్సవం

### పారిశుద్ధ్య కార్మికులకు చీరలు బట్టల పంపిణీ

### చైర్మన్ కొండ విజయ్ కుమార్




**శేరిలింగంపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** సమాజంకు తోచినంత సేవ చేయాలనే అలోచనతో 2016 హెూప్ ఫౌండేషన్ పేరుతో సేవా సంస్థను ఏర్పాటు చేసినట్లు హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. హెూప్ ఫౌండేషన్ 9 వార్షికోత్సవం వేడుకలను మాదాపూర్ వార్డు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల మధ్య కేక్ కట్ చేయడంతో పాటు కార్మికులకు చీరలు , బట్టలను అందచేయడం జరిగింది. ఈ మేరకు కొండ విజయ్ మాట్లాడుతూ సేవ చేయాలనే అలోచనతో 2016 సంవత్సరంలో ఏర్పాటు చేసినట్లు, నిరంతరం సేవ చేసేతున్నట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు, పేద విద్యార్థులకు, వైద్య సమస్యలు ఉన్న పేద వారికి సహయం చేసేతున్నట్లు తెలిపారు. విద్యల్లో రాణిస్తున్న విద్యార్థులకు, పేద కుటుంబాలకు కుట్టు మిషన్ల తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కొండ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్యం కార్మికులతో పాటు లయన్స్, హెూప్ సభ్యులు బసిరెడ్డి మధుసూధన్ రెడ్డి, బర్క మల్లేశ్ యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏర్పాటులో రిటైర్డ్ ఉద్యోగుల పాత్ర కీలకం


### తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




**తిరుపతి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఏపి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నెలవారీ ఏపి ఎన్ జీవో హెూం లో శనివారం సమావేశం నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. అయితే తనకన్నా పెద్దలైన రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించడం సముచితమని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేఆర్ శంకర్ ని ఎమ్మెల్యే శాలువ కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే చర్యను హర్షిస్తూ రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున కరతాళధ్వనులతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శేషజీవితాన్ని రిటైర్డ్ ఉద్యోగులు ప్రశాంతంగా గడపాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆకాంక్షించారు. ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటులో రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకంగా నిలిచిందని ఆయన అన్నారు. ప్రస్తుత ఉద్యోగులకు రిటైర్డ్ ఉద్యోగులకు మధ్య పూర్తి వ్యత్యాసం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మీరంతా ఉద్యోగా న్ని బాధ్యతతో ఎటువంటి ఒత్తుళ్లులు లేకుండా చేస్తే ప్రస్తుత ఉద్యోగాల్లో రాజకీయాలు ఉన్నాయని నేతల ఒత్తిడి ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. గత వైసిపి ప్రభుత్వ వ్యవహారశైలితో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగలు ఎన్నో అవస్థలు పడ్డారని ఆయన అన్నారు, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జీతాలను ప్రతినెల1, వతేదీ ఒకటవ తేది కల్లా మీ అకౌంట్ లో జీతాలు పడుతాయని మాట ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాదని ఆయన కొనియాడారు. తమకు కేటాయించిన స్థలంలో అక్రమంగా పెన్షర్ల సంఘం పేరిట దౌర్జన్యంగా భవనాన్ని నిర్మించారని ఎమ్మెల్యే దృష్టికి రిటైర్డ్ ఉద్యోగులు తీసుకొచ్చారు. దీనిపై అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, బుల్లెట్ రమణ, మునిశేఖర్ రాయల్,రమణరాజు,జనసేన నాయకులు రాజా రెడ్డి, లోకేష్, బాబ్జి,రాజేష్,రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేతలు వెంకటేశం శెట్టి, ఎస్ జీ మునికృష్ణయ్య, సిద్ధయ్య, గోపాల్, బి వెంకటరమణ, చింతకాయల కృష్ణయ్య, వెంకటరమణ తదితరలు పాల్గొన్నారు.

# ఈనెల 13న మాన్ దొడ్డిలో టిబి క్యాంప్

### టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్



**జోగులాంబ, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేశాల మేరకు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యంలో రాజోలి మండల పరిధిలోని మాన్ దొడ్డి గ్రామంలో ఈ నెల 13న టిబి క్యాంప్ నిర్వహిస్తున్నామని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలిపారు. ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితుల గుర్తించి పేర్లు నమోదు చేసి వారికి గళ్ళ డబ్బా ఇవ్వాలని ఆయన అన్నారు. దగ్గు, జ్వరం, ఆయాసం, బరువు తగ్గడం, ఆకలి మందగించటం తదితర లక్షణాలు ఉన్నవారికి తప్పకుండా గళ్ళ పరీక్ష చేయించాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఏ సి ఎఫ్ సర్వే చేయాలని ఆయన అన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తమకు కేటాయించిన టార్గెట్ ను పెద్ద దన్వాడ, నసనూర్, చిన్న ధన్వడ, పచ్చర్ల, మాన్ దొడ్డి గ్రామాల ఆశా కార్యకర్తలు ఒక్కొక్కరు 10 గళ్ళ డబ్బాలు చొప్పున తీసుకుని రావాలని సిబ్బందిని కోరారు. ఈ టిబి క్యాంప్ లో హెల్త్ సూపర్ వైజర్లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని రాజోలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ అధికారి జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీకాళహస్తిలో ఐఏఎస్ జయలక్ష్మి పూజలు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జయలక్ష్మి వారి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. రాహుకాల సమయంలో ప్రత్యేక రాహు-కేతు పూజను చేయించుకొని అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శించుకున్నారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జయలక్ష్మి ఐఏఎస్ వారిని వారి కుటుంబ సభ్యులను దేవస్థానం కార్యనిర్వణాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి శేషవస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,సూపర్డెంట్ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీ ఎంప్లాయిస్.. బ్యాంకు ప్యానల్ అభ్యర్థుల ప్రకటన





### అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి చీర్ల కిరణ్

**తిరుపతి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** త్వరలో జరగబోవు టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు ఎలక్షన్ నందు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున పోటీ చేయు 5 మంది ప్యానల్ సభ్యులను తితిదే ఎంప్లాయిస్ బ్యాంకు ఉపాధ్యక్షులు మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ ప్రకటించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున చీర్ల కిరణ్, గుంటూరు రేఖ,వంకీపురం పవన్,సునీల్ కుమార్ యాదవ్, ఏ.మణికంఠ లను టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకులో పోటీ చేస్తారని, ఈ ప్యానల్ లో పెట్టుకున్న ప్రతి అభ్యర్థి కరోనా విపత్కర సమయంలో ఆనందయ్య మందు, ఆక్సిజన్ సిలిండర్ లు, పౌష్టిక ఆహారాలు ఉద్యోగులకు అందించారని, భక్తుల కోసం అన్నదానం, చలివేంద్రంను ఏర్పాటు చేసారని, ఉద్యోగి సమస్య ద్వారా ప్రత్యక్షంగా ఉద్యోగుల దగ్గరకు వెళ్లి వాళ్ళ సమస్యలు తెలుసుకొన్ని పరిష్కారానికి కృషి చేసారని, సిపి ఎస్, రద్దు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేసి అనేక సార్లు అరెస్ట్ లు, గృహ నిర్భందాలకు గురి అయ్యారని, పలు పోలీసు కేసులు కూడా పెట్టారని తెలిపారు. ఉద్యోగుల కోసం అనేక సేవలు చేసిన మనందరి ప్యానల్ ను ఆశీర్వదించి, పవిత్రమైన ఓటు ను వేసి అఖండ మెజారిటీ తో గెలిపించి ఉద్యోగుల కోసం, బ్యాంకు అభివృద్ధి కోసం మరింత మెరుగైన సేవలు చేసే భాగ్యం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. మీడియా సమావేశంలో ప్యానల్ అభ్యర్థుల తో పాటు టీటీడీ ఉద్యోగ సంఘ నాయకులు గోపి కుమార్ రెడ్డి, వేంకటేశ్వర బాబు, ఉమా శంకర్, గుణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ర్యాలీ

### క్విట్ ఇండియా ఉద్యమం పాత్ర చాలా కీలకం



**హైదరాబాద్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** క్విట్ ఇండియా ఉద్యమం జరిగి నిండిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నేతలు గాంధీ భవన్ నుండి అసెంబ్లీ గన్ పార్క్ దగ్గరలోని అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. వందేళ్లు నిండిన సందర్భంగా ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ సేవా దళ్ నేతలు, ఈ కార్యక్రమానికి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, కార్యదర్శి సద్గునరావు ఆద్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం మహత్మ గాంధీ అధ్వర్యంలో ఉప్పెన లాగా ఎగిసి దేశ వ్యాప్తంగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటం జరిగిందని తెలిపారు. వారి త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రాగలిగిందని అన్నారు. అందుకే గాంధీ చూపిన మార్గంలో శాంతియుతంగా అహింసా పద్ధతిలో సామాజిక బాధ్యత తో మెలగాలని,దేశానికి సమాజానికి సేవ చేయాలని దేశ అభ్యున్నతి కి ప్రతి ఒక్కరు పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బొల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దొంగ అరెస్ట్ సొత్తు స్వాధీనం



**నారాయణపేట, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో డబ్బులను దొంగతనం చేసిన నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డీఎస్పీ ఎన్ లింగయ్య ధన్వాడ పోలీస్ స్టేషన్ లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుని వివరాలు వెల్లడించారు. ధన్వాడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో సంజగారి రాజప్ప అనే వ్యక్తి ఇంట్లో 2.4 లక్షల రూపాయలు దొంగతనం కావడం జరిగింది. అట్టి కేసులో నిందితుడు సంజగారి రమేష్ (19) సంవత్సరాలు, చర్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని ధన్వాడ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా ధన్వాడ పోలీస్ వారు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా నిందితుడు తను దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకున్నాడు. అట్టి దొంగతనం చేయడానికి గల కారణాలను నిందితుడిని అడిగి తెలుసుకునగా తనకు ఆన్లైన్ లో రమ్మీ గేమ్ ఆడే అలవాటు, మద్యం సేవించే అలవాటు ఉన్నదని. జల్సాలకు అలవాటు పడి ఆన్లైన్లో రమ్మీ ఆడటానికి డబ్బులు కావాలని ఆలోచించి సంజగారి రాజప్ప ఇంట్లో ఒకడిగా ఉంటూ వారు ఇంట్లో డబ్బులు పెట్టిన విషయం తెలుసి వారు ఇంట్లో లేని సమయంలో ఇంటి తాళం పగలగొట్టి, లోపల గల ఇనుప పెట్టె తాళం పగల గొట్టి అందులో గల 2.4 లక్షల డబ్బును దొంగిలించి తన ఇంట్లో పెట్టుకొని, అట్టి డబ్బును తన బ్యాంకు అకౌంట్ లో డిపాజిట్ చెయ్యడానికి మరికల్ గ్రామానికి తీసుకెళు ౖండగా ధన్వాడ పోలీస్ లు పట్టుకున్నారని డీఎస్పీ తెలిపారు.

## 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి: బిఆర్ఎస్



**మోత్కూరు, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గా,పోస్ట్ మార్టం కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో చెరువు కట్ట శ్రీకాంత్ చౌరస్తా వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ 30 పడకల ఆసుపత్రి లేకపోవడం వల్ల పేద, మద్య తరగతి ప్రజలకు సరైన వైద్యం అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇక్కడ పోస్ట్ మార్టం సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా కొనసాగుతున్న 30 పడకల ఆసుపత్రిగా మర్చినట్లయితే మోత్కూరుతో పాటు గుండాల,అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం) దేవరుప్పుల, తిరుమలగిరి, నార్కట్ పల్లి ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బయ్యని పిచ్చయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి వడాకాల దయాకర్,నాయకులు గంజి రాములు, సరబోజు రవీంద్ర చారి,చెరుకు ఉప్పలయ్య, దొంతోజు సోమలింగం, బోడ భాస్కర్,గొడిశాల బాపయ్య, బుంగ నవీన్,ముత్తయ్య, అరిఫ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో బాలుడి అదృశ్యం



**ఉప్పల్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలుడు అదృశ్యం అయ్యారు. పోలీసుల కథను ప్రకారం ఉప్పల్ పరిధి స్వరూప్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న నేపాల్ దేశానికి చెందిన అశోక్ తాప మగర్(18) యువకుడి ఆచూకీ కనిపించడం లేదు. అతను హిందీ, ఇంగ్లీష్, నేపాలి భాషలు మాట్లాడగలడని తెలిపారు. స్వరూప్ నగర్ లోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో పనిచేస్తున్న తన సోదరుడితో కలిసి అశోక్ నివాసం ఉండేవాడు. ఆగస్టు 9న బయటకు వెళ్లినా అతని జాడ కనిపించడం లేదని, ఒకవేళ అతను కనిపిస్తే ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బ్యాండ్ కార్మికుల సంఘం అధ్యక్షులుగా అంజయ్య



**ధర్మపురి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల బ్యాండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. అనంతరం ధర్మారం మండలం బ్యాండ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఏదుల్ల అంజయ్యను ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కాదాశి శ్రీను, ఉపాధ్యక్షులు లావుడ్య మోహన్ నాయక్,ఎండి ఫకీర్ పాష, ప్రధాన కార్యదర్శి సున్నం లక్ష్మణ్, కోశాధికారి గోలివాడ స్వామి, కార్యవర్గ సభ్యులుగా ఏదుల్ల మల్లయ్య గిద్దె రాజేశం, మద్దెల నరసయ్య,రెడపాక సతీష్,కునామల్ల లక్ష్మీ రాజం సభ్యులు పాల్గొన్నారు.

## బాలుడిని అప్పగించిన పోలీసులు



**భైంసా, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** పట్టణంలోని పంజేషా చౌక్ వద్ద శనివారం తప్పిపోయి తిరుగుతూ ఏడుస్తూ కనిపించిన అబ్దుల్ హాఖీమ్ బాలుడిని పోలీసులు పట్టణ స్టేషన్ కు తీసుకెళ్లి బాలుడి ఫోటోను వాట్సప్ గ్రూపులలో వైరల్ చేశారు. సమాచారం అందుకున్న బాలుడు తండ్రి అబ్దుల్ ఫాహిమ్ పోలీస్ స్టేషన్ కు రాగ సీఐ రాజా రెడ్డి బాలున్ని అప్పగించారు. ఈ సందర్భంగా బాలుడి తండ్రి పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## వికలాంగులకు అన్నదానం

### ప్రతిరోజు పార్కులో పక్షులకు ఆహారం



తిరుపతి, ఆగస్టు 10 (నిఘా న్యూస్): వికలాంగులకు తన శక్తి మేరకు సాయపడతానని గోవింద మండలి వ్యవస్థాపకులు చంద్రమౌళి అన్నారు. శనివారం జరిగే పేదలకు అన్నదానం కార్యక్రమంలో శ్రీవారి భక్తులు బీసీ నాయకులు జగన్నాథం ఆధ్వర్యంలో ప్రతి శనివారం జరిగే కార్యక్రమంలో భాగంగా పేదలకు ఆహార పొట్లాలు వాటర్ బాటిల్ అందజేశారు. అలాగే ప్రతిరోజు పార్కులోనీ జీవులకు ఆహారం, పార్కులో వాకర్సుతో త్రాగునీటిని ప్రతిరోజు అందుబాటులో ఉంచడం పక్షులకు పండ్లు పెట్టడం అలాగే పార్కులకు బిస్కెట్లు పెట్టడం తన దినచర్యగా కొనసాగిస్తున్నారు.




ఎస్సై అప్పని వెంకటేశ్వర్లు కాల్వ శ్రీరాంపూర్ మండలంలో తమ విధులు నిష్టగా నిర్వహించారు. తాజాగా, ఆయన కాల్వ శ్రీరాంపూర్ నుండి మంథనికి, ఆపై మంథని నుండి గోదావరిఖనికి బదిలీ అయ్యారు. ఇప్పుడు, గోదావరిఖని టౌన్ ఎస్ ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మార్పు సందర్భంగా, కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు ఆయనకు మంచి ఆరోగ్యం, విజయవంతమైన కీర్తి, సమర్థవంతమైన సేవల కోసం శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖనిలో కొత్త బాధ్యతలు చేపట్టడం ద్వారా మరింత విజయాన్ని సాధించాలని వారు ఆకాంక్షించారు.

*-పెద్దపెల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):*

## సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డికి సన్మానం



**పటాన్ చెరు, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డికి టిజిఐఐసి ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సన్మానించారు. సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నా ముదిరాజ్ తో కలిసి నిర్మల జగ్గారెడ్డి గిరిధర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి, అక్కలి శ్రీనివాస్ ముదిరాజ్, సాయికుమార్ ముదిరాజ్, నితీష్ ముదిరాజ్, గాలయ్య యాదవ్, విజయ్, మల్లేష్ యాదవ్, భువన్ నాగేంద్ర, ఈశ్వర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనకు కృషి

### అమీన్ పూర్ మున్సిపల్ ఛైర్మన్ పాండురంగా రెడ్డి



**పటాన్ చెరు, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఫైలేరియా నిలిపురుగుల వ్యాధి నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అమీన్ పూర్ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. జాతీయ ఫైలేరియా నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని మహిమా మినిస్ట్రీస్ అనాథ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు, నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోదకాలు వ్యాధిని నిరోధించేందుకు పాఠశాల స్థాయినుండే మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, లింగం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బూత్ లో హర్ ఘర్ తిరంగా నిర్వహించాలి

### జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్



**పాలకుర్తి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో పాలకుర్తి మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నియోజకవర్గ కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్ పాల్గొన్నారు. ముఖ్య అతిధి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమం గ్రామ గ్రామాన ప్రతి బూతులో నిర్వహించి ప్రతి ఒక్కరి ఇంటిపై భారత దేశ జాతీయ జెండా ఎగిరేలా చూడాలని ఈరోజు నుంచి ఆగస్టు 15 వరకు ఐదు రోజులు జరిగే కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ప్రతి బూత్ స్థాయికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమనీకి నియోజకవర్గ కిషన్ సెల్ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు మారం రవి, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, ఉపాధ్యక్షులు బోనగిరి శీను, ఈర్ల రాజు, కార్యదర్శి గుగ్గిల సురేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రానా ప్రతాప్, పూజారి మహేష్, ఓబిసి మండల అధ్యక్షులు మామిళ్ళ వెంకన్న, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు లకావత్ రవి, బూత్ అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



**జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మూల మహేష్ తల్లి మరణించగా ఫోటో కు పూల మాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**

*-పాలకుర్తి ఆగస్టు 10 (నిఘా న్యూస్):*

# ఘనంగా పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వలిగొండ, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పైళ్ళ శేఖర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడ్డాడని భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత పైళ్ళ శేఖర్ రెడ్డిదేనని ఆయన అన్నారు. రాబోయే కాలంలో పైళ్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ఆయన అన్నారు. శ్రీ మచ్చగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి మాట్లాడుతూ పైళ్ళ శేఖర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం పడమటి మమతా రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంను అభివృద్ధిలో నిలిపిన పైళ్ళ శేఖర్ రెడ్డి పేరు స్థిర స్థాయిగా ఉంటుందని ఆమె అన్నారు. పైళ్ళ శేఖర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆమె అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని రోజులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ సుర్కంటి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జానీ అఫ్రోజ్, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, సీనియర్ నాయకులు కొమిరెల్లి సంజీవరెడ్డి, కొండూరు వెంకటేష్, పబ్బు స్వామి, ఐటిపాముల ప్రభాకర్, బలుగూరి నరేష్ రెడ్డి, పోలేపాక సత్యనారాయణ, ఎదురుగట్ల రాములు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రోయింగ్ పెయిన్స్.. దీర్ఘకాలిక సమస్య కాదు

### శిశు వైద్య నిపుణులు డాక్టర్.జ్యోత్స్న



**తాండూరు, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** చిన్నారులు ఎదుగుతున్న తరుణంలో కాళ్లలో నొప్పులు రావడం. దడ పుట్టినట్లు అనిపించడం, తిమ్మిరిగా ఉండడం. దీనినే వైద్య పరిభాషలో గ్రోయింగ్ పేయిన్స్ అంటారని శిశు వైద్య నిపుణులు డాక్టర్ జ్యోత్స్న వెల్లడించారు. ఈ సమస్య సాధారణంగా 3 సంవత్సరాల చిన్నారుల నుంచి 12 సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులలో వస్తుందని, ఈ సమస్య కొంతమంది చిన్నారులలోనే ఉంటుందని వివరించారు. ఈ సమస్య ఉన్న చిన్నారులకు ఆటలు ఆడడంలో ఎటువంటి ఇబ్బందులు కలగవని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో చిన్నారుల వైద్య నిపుణులు నవజాత శిశువులకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ నొప్పులు ప్రధానంగా తొడలు, పిక్కలు, మోకాళ్ళలో నొప్పులు రావడం జరుగుతుందని పేర్కొన్నారు. సాధారణంగా ఈ నొప్పులు మధ్యాహ్నం సమయంలో సాయంత్రం సమయంలో రావడం జరుగుతుందని, ఈ నొప్పులతో చిన్నారులు నిద్రలోంచి అకస్మాత్తుగా మేల్కొంటారని తెలిపారు. నొప్పులతో పాటు జ్వరం, దద్దుర్లు, అలసట, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఇవి గ్రోయింగ్ పెయిన్స్ లక్షణాలు కావని, ఈ లక్షణాలు కనిపించిన వెంటనే చిన్నారుల వైద్య నిపుణులు సంప్రదించాలని కోరారు. అధిక శారీరక శ్రమ, విటమిన్ డి లోపం, ఎదిగే ఎముకల పైన ఉన్న పొర, నరాలు ఒత్తిడికి గురి కావడం,కండరాల అలసట, మానసిక కలత చెందడం. తదితర కారణాలు కావచ్చునని తెలిపారు. నొప్పి ఉన్న భాగంలో ప్రత్యేకమైన నూనెలతో మర్దన చేయడం వలన చిన్నారులు ఉపశమనం పొందుతారని స్పష్టం చేశారు. హీట్ ప్యాక్ కాపడం, నొప్పులు తగ్గడానికి మాత్రలు, కాల్షియం సప్లిమెంట్స్ మాత్రులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. చిన్నారుల వయస్సు పెరిగే కొద్దీ ఈ నొప్పులు తగ్గుతాయని చిన్నారులకు భరోసా కల్పించడంతో చిన్నారులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటారని తెలిపారు. ఇది దీర్ఘకాలిక సమస్య కాదనే విషయాన్ని చిన్నారులకు విశ్వాసం కల్పించాలని వెల్లడించారు.

# ఖమ్మంలో ఫేక్ ఫుడ్ ఇన్ స్పెక్టర్ల అరెస్ట్



**ఖమ్మం, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఫుడ్ ఇన్స్పెక్టర్ ని అని ఓ ఫేక్ ఫూడ్ ఇన్స్పెక్టర్ ఖమ్మంలో శనివారం హల్ చల్ చేశారు.ఆహార తనిఖీ అధికారులమంటూ నగరం మమత హాస్పిటల్ రోడ్ లోని కింగ్ దర్బార్ హొటల్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కుళ్లిపోయిన మాంసం, కాలం చెల్లిన నిత్యావసర సరుకులు వినియోగిస్తున్నారంటూ హొటల్ యజమానిపై ఫైర్ అయ్యారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని మండిపడ్డారు. కిచెన్ లోకి వెళ్లి సెల్ లో వీడియో తీస్తూ భయపెట్టారు. దీంతో హొటల్ యజమాని బెంబేలెత్తిపోయాడు. మీ హొటల్ నిర్వహణలో లోపాలు ఉన్నాయని, హైదరాబాద్ నుంచి తమను ఆకస్మిక విచారణ కోసం పంపారంటూ కేటుగాళ్లు బుకాయించారు. ఉన్నతాధికారులకు విచారణ నివేదిక అనుకూలంగా ఇవ్వాలంటే రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో ఖమ్మం జిల్లా కలెక్టర్ సీసీ, జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ కు తలా యాభై వేలు ఇవ్వాల్సి ఉంటుందని ఫేక్ ఫుడ్ ఇన్ స్పెక్టర్లు చెప్పుకొచ్చారు.రూ.2 లక్షలు అడగడంతో అనుమానం వచ్చిన హొటల్ యజమాని జబ్బీర్ ఖాన్ స్థానిక ఫుడ్ ఇన్ స్పెక్టర్ కు ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించారు.అయితే తమ శాఖ నుంచి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు ఏమీ లేవని జిల్లా స్థాయి ఆహార తనిఖీ అధికారి కిరణ్ కుమార్ స్పష్టం చేయడంతో బాగోతం బయటపడింది. వెంటనే ఆ యజమాని హొటల్ తనిఖీకి వచ్చింది కేటుగాళ్లని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు కేటుగాళ్లను అరెస్ట్ చేసి ఖమ్మం అర్బన్ పోలీసు స్టేషన్ కు తరలించారు. అరెస్టయిన నిందితులు గతంలోనూ ఇలాంటి దాడులకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. పట్టుబడిన నిందితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన గుగులోత్ మోహన్ రావ్, బానోత్ రామస్వామి, సపావత్ యువరాజ్, అజ్మీరా యువరాజ్ సింగ్ గా గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

# చిన్నారి ప్రాణం కాపాడలేని ప్రభుత్వం

### వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్



**వరంగల్, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి లో మూడు రోజుల పసిపాప ని కుక్కలు పీక్కుతిని మృతి చెందడం వల్ల ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ప్రధాన గేట్ ముందు నిరసన తెలుపడం జరిగింది. ఈ విధంగా నరేందర్ మాట్లాడుతు నిన్న జరిగిన ఈ పసిపాప ఘటన చాలా బాధాకరం,ఎంజీఎం లో మౌళిక సదుపాయల పై శ్రద్ధ పెట్టకుండా ఉండడం వల్లనే ఇలాంటి సంఘటన జరిగింది. అంతే కాకుండా ఈ సంఘటన ఎంజీఎం లోనే జరిగిన కూడా ఇది ఎంజీఎం ఆసుపత్రిలో జరుగలేదని దాటా వేస్తున్న సూపరింటెండెంట్ గారిని వెంటనే భర్తరఫ్ చేయాలి మరియు మల్టి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి లో కూడా వెంటనే సౌకర్యాలు కలిపించి సేవలు ప్రారంభించాలి. సి సి కెమెరాలు నిరూపయోగంగా వున్నాయ్ వెంటనే మరమ్మత్తులు చేసి వెంటనే కొనసాగించాలి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి,ఇది పేద ప్రజలు వుండే ప్రాంతం అలాంటి ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఆసుపత్రిలో డాక్టర్స్ విధులకు హాజరై బయోమెట్రిక్ పెట్టి వెలితే ఈ ఆసుపత్రిలో సేవలు జరుగకుండా ఉంటే పట్టించుకునే నాథుడే లేడు,కుక్కలు ఇంత విచక్షణ రహితంగా వస్తున్నాయి అంటే మున్సిపల్ అధికారులు, మున్సిపల్ శాఖ ఏ విధంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ ఈ ఎంజిఎం ఆసుపత్రి సరిపోదు అని ముందస్తుగా 24 అంతస్థుల ఆసుపత్రి అత్యంత ఆధునిక సదుపాయలతో పూజ చేసి పనులు ప్రారంభించిన దాని నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేసిన చరిత్ర ఈ ప్రభుత్వంది. ఈ ఎంజి ఎం ఆసుపత్రిలో సిబ్బందిని మరియు మౌలిక సదుపాయలు కలిపించి ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. లేని పక్షంలో ఇలాంటి నిరసన, ధర్నాలు భారీ ఎత్తున నిర్వహిస్తాం అని నరేందర్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయిర్ రిజ్వానా శమీమ్ మాసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి,మరుపల్ల రవి,మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్,డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



### యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ ని సత్కరించిన మల్లాది

**మధిర, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ పార్టీ మధిర మండల అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ని కౌన్సిలర్ మల్లాది వాసు ఘనంగా సత్కరించారు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో రవికుమార్ కి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మల్లాది వాసు మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షునిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రవికుమార్ కృషి చేశారన్నారు. పార్టీ అధికారం లేనప్పుడు స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజా సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అద్దంకి రవికుమార్ తన వంతు పాత్ర నిర్వహించారని అన్నారు. రవికుమార్ని సత్కరించటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, నెల్లూరు విజయ్, పోచపల్లి సురేష్,సాలిక సురేష్,మాగంటి గంటి జంపయ్య, కనకపుడి గోపాల్, కత్తి పుల్లారావు, కొంగల సతీష్,నూరు మహమ్మద్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి,ఆదూరి శ్రీనివాస్,షేక్ జహంగీర్, బొమ్మకంటి హరిబాబు, కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు, గద్దల నాని, దేవి శెట్టి రంగారావు, ఎర్రగుంట రమేష్,బోర్ర శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన రహదారులు

**పెద్దపల్లి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి పెద్దరాతుపల్లి వరకు ప్రయాణించడానికి అనువైన రహదారి ఇప్పుడు పరిస్థితి పూర్తిగా అధ్వానంగా మారింది. గుంతలతో నిండి, రోడ్డు వినియోగ దారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రయాణికులు, స్థానికులు, వాహనదారులు ప్రమాదాల్ని ఎదుర్కొంటున్నారు. పాదచారులు కష్టాలను ఎదుర్కొంటున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ, సత్వర పరిష్కారం లేదు. ఈ పరిస్థితిపై స్థానికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్ల అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## నా భర్తను అప్పగించండి

### ఆరు నెలలుగా పరారీలో ఉండి అదనపు కట్నం కోసం ఫోన్ లో వేధింపులు



**ఖమ్మం, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని 6 నెలలుగా పరారీలో ఉంటూ అదనపు కట్నం కోసం ఫోన్లో వేధిస్తున్న తన భర్తను తనకు అప్పగించమని ఓ మహిళ తన ఆవేదనను విలేకరుల ముందు వెళ్లబుచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాట్లాడుతూ, తమది కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామమని,తన తండ్రి పూదరి నాగేశ్వరరావు అని చెప్పారు.తనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, జడల చింత గ్రామానికి చెందిన కళ్లెం నరసింహారావు కుమారుడు కళ్లెం సునీల్ తో డిసెంబర్ 8, 2023న కుల పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని తెలిపారు.పెళ్లయిన నెల రోజుల నుండి అదనపు కట్నం కోసం వేధింపులు మొదలుపెట్టి ఇతర మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని 6 నెలలకే బయటకు వెళ్లిపోయి ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించింది.పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా కౌన్సిలింగ్ పేరుతో తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.జిల్లా అధికారులు స్పందించి తన భర్తను తనకు అప్పగించి న్యాయం చేయాలని వేడుకుంది. ఈ విలేకరుల సమావేశంలో తల్లి పూదరి రమ, మేనమామ గాలి రాము, మేనత్త గాలి రేవతి, పెదనాన్న కోసూరి వీరబాబు, అన్నయ్య మరీదు గోపి పాల్గొన్నారు.

## అసోం నుంచి స్పీడ్ పోస్ట్ లో డ్రగ్స్

### ఖమ్మంలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అరెస్ట్





**ఖమ్మం, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఎన్నడూ లేనిది మొదటి సారిగా ఖమ్మం నగరంలో హెరాయిన్ పట్టుబడింది.ఓ వ్యక్తి అసోం నుంచి దీన్ని స్పీడ్ పోస్ట్ లో తెప్పించుకోవడం గుబులు పుట్టిస్తోంది.అయితే అతను ఒక సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కావడం విస్తు గొలుపుతోంది. హెరాయిన్ కు అలవాటు పడిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి కోట శివతేజ తరచుగా డ్రగ్స్ తెప్పించునేవాడని అనుమానాలు కలుగుతున్నాయి. ఖమ్మం నగరం రోటరీ నగర్ రెండో లైన్ లో నివాసం ఉండే శివతేజ తాజాగా అసోం నుంచి స్పీడ్ పోస్ట్ లో తెప్పించుకున్న హెరాయిన్ పోలీసులకు పట్టుబడింది.ఖమ్మం టూ టౌన్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా మితిమీరి డ్రగ్స్ కు అలవాటు పడి, బానిసగా మారిన ఆ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ నిత్యం డ్రగ్స్ తోనే సహ జీవనం చేసేవాడని స్పష్టం అవుతోంది. అసోం నుంచి ఖమ్మం నగరానికి డ్రగ్స్ డెలివరీ అవుతున్నట్లు సమాచారం అందుకున్న తెలంగాణ పోలీసులు డార్క్ వెబ్ ఆపరేషన్ ద్వారా స్పీడ్ పోస్ట్ లో వచ్చిన హెరాయిన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## కళాకారులకు నిత్య సాధన అవసరం

- ప్రముఖ కూచిపూడి నాట్య గురువు పసుమర్తి శేషుబాబు
- ఘనంగా కూచిపూడి కళాక్షేత్రం ద్వితీయ వార్షికోత్సవం





**రవీంద్ర భారతి, ఆగస్ట్ 10 (నిఘా న్యూస్):** కళాకారులకు నిత్య సాధన అవసరమని ప్రముఖ కూచిపూడి నాట్య గురువు పసుమర్తి శేషుబాబు అన్నారు. ఈ మేరకు శనివారం రవీంద్రభారతిలో కూచిపూడి కళాక్షేత్రం ద్వితీయ వార్షికోత్సవం నృత్య భరితంగా జరిగింది. గురువు వసుధ మాగంటి 50 మందికిపైగా శిష్యులు అన్నమయ్య, త్యాగయ్య కీర్తనలతో పాటు సిద్దేంద్ర యోగి విరచిత భామా కలాపంలోని ప్రవేశ దరువు కృష్ణ శబ్దం తదితర అంశాలు కన్నుల పండుగగా నర్తించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పసుమర్తి శేషుబాబు పాల్గొని నర్తకీమణులను సత్కరించి మాట్లాడుతూ కళలు లేని జాతికి కళ లేదన్నారు. వసుధ చిన్న వయస్సులోనే కూచిపూడి నాట్యాన్ని శాస్త్ర బద్ధంగా చిన్నారులకు శిక్షణ ఇవ్వటం అభినందన నీయం అన్నారు. వీరి వల్లనే సంప్రదాయ నృత్య కళ భవిష్యత్తులోనూ నిలిచి ఉంటుందన్నారు. నాట్య గురువు ఇందుమతి, సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ, తదితరులు పాల్గొన్న ఈ సభ లలిత రావు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కష్టకాలంలో అండగా సిఎంఆర్ఎఫ్



**గడ్డి అన్నారం, ఆగస్ట్ 10 (నిఘా న్యూస్):** పేద ప్రజలకు కష్టకాలంలో సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని కైలాస్ మాధవరెడ్డి, సురేందర్ రెడ్డిని మంజూరైన ముఖ్యమంత్రి సహాయన్నిది చెక్కులను కార్పొరేటర్ అందజేశారు. అనంతరం చెక్కులు మంజూరు అవ్వడానికి కృషి చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అవుకు రిజర్వాయర్ నీటి విడుదల

**గంగమ్మ తల్లికి జలహారతిని ఇచ్చిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**బనగానపల్లె, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** అవుకు మండలంలోని రిజర్వాయర్ వద్ద జల హారతి కార్యక్రమంలో భాగంగా రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గంగమ్మ తల్లికి జలహారతిని ఇచ్చి అనంతరం అవుకు రిజర్వాయర్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, భూపేష్ రెడ్డి, ఐ వి. పక్కిరా రెడ్డి, ఐ వి. ఉగ్రసేనారెడ్డి రాయలసీమ రైతులను సస్యశ్యామలం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవి. పక్కిరా రెడ్డి, ఐ.వి ఉగ్రసేనారెడ్డి, కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి,శివప్రసాద్ రెడ్డి, మారం పుల్లారెడ్డి, చిన్నారెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, అవుకు నాయక్, దంతల రమణ, ఉలువల నరసింహుడు, కలవటాల నాయుడు, నాగిరెడ్డి, బిజ్జం భాస్కర్ రెడ్డి ఇంకా తదితర నాయకులు అధికారులు మండలంలోని రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి యూనివర్సిటీలో... విద్యార్థి సంఘాల ఆందోళన

**అంబులెన్స్ ఉంటే విద్యార్థి ప్రాణాలు బతికి ఉండేవి**





**మేడ్చల్, ఆగస్టు 10(నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఎన్ఎస్ యూఐ,ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు.కాగా గత రెండు రోజుల క్రితం అగ్రికల్చర్ బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అరుణ్ కుమార్ ఎగ్జామ్ హాల్‌లో హఠాత్తుగా పడిపోయి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.పలువురు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీలో సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉంటే అరుణ్ కుమార్ బతికేవాడని అన్నారు.కళాశాల యజమాన్యం లక్షలకు లక్షలు ఫీజులు వసూళ్లు చేస్తూ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే అంబులెన్స్ ను యూనివర్సిటీలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఫ్యాకల్టీ లోకేష్,అశోక్, రాజారెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్ఎంపి,పిఎంపిలకు పోలీసుల కౌన్సిలింగ్

**ముధోల్ సీఐ మల్లేష్**



**ముధోల్ ఆగస్టు 10 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ఆర్ఎంపి, పిఎంపిలు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని సిఐ మల్లేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు శనివారం పోలీసు స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ గ్రామాలలో ప్రాథమిక వైద్యం పేరుతో డాక్టర్ బోర్డులు పెడుతూ ఎటువంటి అర్హత లేకుండా వైద్యం నిర్వహించడంపై పలు సూచనలు సలహాలు వారికి ఇచ్చారు. లింగ నిర్ధారణ, అబార్షన్ వైద్యం చేయడం నేరమని తెలిపారు.

## ఉరి వేసుకున్న జర్నలిస్టు

**చికిత్స పొందుతూ కూతురు మృతి**

**పాలకుర్తి ప్రెస్ క్లబ్ నివాళులు**

**పాలకుర్తి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** వరంగల్ యువ జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న యోగిరెడ్డి(36) తన కూతురు ఆద్య(9)తో కలిసి హన్మకొండ ఏకశిల పార్కు సమీపంలోని తన ఇంట్లో శుక్రవారం ఉరి వేసుకున్నాడు. యోగి సంఘటన స్థలంలోనే మృతి చెందగా కూతురు ఆద్య ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలొదిలింది. ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ శనివారం సాయంత్రం పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రిపోర్టర్ యోగి రెడ్డి అతని కూతురు ఆధ్యా రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ, నిర్వహించి అనంతరం వారికి ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# భార్యల స్థానంలో...

# భర్తల చండీఘర్ టూర్




- **స్వంత నిధులతో వెళ్ళితే మున్సిపల్ బడ్జెట్ ఆమోదం ఎందుకు**
- **పదవీ కాలం ముగిసే సమయంలో స్టడిటూర్ లా.. !**
- **స్టడీ టూర్ కోసం 15లక్షలు వ్యయం**
- **కౌన్సిల్ ఆమోదంపై కలక్టర్ స్పందించాలి**

**సంగారెడ్డి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమం నిరంతరం కృషి చేస్తానని అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వస్తున్నారు పాలకులు. అధికారం లోకి వచ్చిన తరువాత పాలకులకు ప్రజా సమస్యల పట్టనే పట్టవనే తీరును సదాశివపేట మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ప్రవర్తిస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తున్నాయి. కౌన్సిల్ సభ్యుల తీరుపై పట్టణ ప్రజలు తలలు పట్టు కొట్టున్నారు. పేట పట్టణ బస్తీలల్లో అనేక సమస్యలు తండ వీస్తున్నాయి, మోరిల అపరిశుభ్రత మంచి నీటి సమస్య ఎక్కడి చెత్త అక్కడే పేరుక పెరుక పోవడం విశేషం.ప్రజల సమస్యలు పట్టించు కొనే నాథుడు లేరని వార్డుల్లో ప్రజలు వాపోతున్నారు. 16వార్డు చినికు పడితే నడవలేని పరిస్థితి ఉంది. పలుమారు అధికారులకు తెలిపిన ప్రయోజనం లేదనీ అసహనం వ్యక్తం చేస్తున్నారు. దిన పట్టణం అభివృద్ధి చెందుతున్న పట్టణంలో సమస్యలు పరిష్కారం కావటం లేదనీ ఆందోళనలు వ్యక్తంచేస్తున్నారు. సదాశివపేట మున్సిపాలిటీ అభివృద్ధి కి గత ప్రభుత్వం 25 కోట్లు మంజూరు చేసింది. అందులో 7కోట్ల పనులు చేపట్టారు. కొన్ని పనులు మధ్యలో ఆగిపోయి ఉన్నాయి. నిధులు కూడా వెనిక్కి వెళ్లాయి. అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్న అధికారిక కౌన్సిల్ సభ్యులు స్టడి టూర్ కు ఆమోదం తెలువటం ఎంత వరకు సమంజసం అనే ప్రశ్నలు అధికంగా వినిపిస్తూన్నాయి. కౌన్సిల్ సభ్యుల తీరుతో జనం బెజర్ అవుతున్నారు. ఇటీవల మున్సిపల్ సాదరణ బడ్జెట్‌లో 15లక్షల రూపాయల వ్యయంతో కూడిన బడ్జెట్ స్టడి టూర్ పేరున చండి ఘర్ వెళ్ళుటకు అమెదం తెలిపారు. కౌన్సిల్ సభ్యుల పాలన కాలం ఐదు నెలల్లో ముగియనుంది. ఈ వార్త పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.ఓ వైపు ప్రభుత్వం మున్సిపల్ బడ్జెట్ ఖర్చు చేయటం తగిన జాగ్రతలు తీసుకొని ఖర్చు చేయాలని సూచిస్తుంది. కానీ అధికారంలో ఉన్న మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆలోచించకుండా తమ స్వంత ఎజెండాలు అమలు చేయడం పై అనేక విమర్శలు తలెత్తున్నాయి. పట్టణ ప్రగతి అధ్యయనం పక్కదారి పడుతున్నదని గుస గుసలు మొదలైయ్యాయి.జిల్లా కలక్టర్ స్పందించి స్టడి టూర్ పై విచారణ చెపట్టా లనే ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ స్టడీ టూర్ కౌన్సిల్ లో ఉన్న అన్ని రాజకీయ పార్టీల కౌన్సిల్ సభ్యులు వెళ్లి అధ్యయనం చేయాలి కానీ ఒక వర్గం చె%శీ%దిన వారు ఉండటం విశేషం.కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు పూర్తిగా గైరాజర్ అయ్యారు. మహిళా కౌన్సిల్ సభ్యులు దూరంగా ఉన్నారు. వారి స్థానంలో భర్తలు స్టడి టూర్‌లో ఉండటం మరింత అనుమానాలకు దారి తీస్తున్నాయి. కానీ సదాశివపేట ఎవరికి వారే ఒక వర్గం తమ స్వంత ఎజెండా రూపొందించి కార్యాచరణకు రూపొందించూ కోని ప్రజల సొమ్ము దుభరా ఖర్చులు పెడుతున్నారని ఆరోపణలు అధికంగా ఉన్నాయి. కౌన్సిల్ సభ్యులకు తోడు టౌన్ ప్లానింగ్ అధికారి తోడు గా టూర్‌కు వెళ్లారని తెలుస్తోంది. ప్రభుత్వ అధికారిని వెళ్ళటం అందరిలో స్టడిటూర్ వెళ్లారని తెలుపుతున్నారు. ప్రజలు అవసరాలను పక్కన బెట్టి తమ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేసే టూర్ వెళ్లారని పేర్కొంటున్నారు.ఈ కౌన్సిల్ సభ్యులకు ఎన్నికల సమయం లో చెక్ పెట్టాలనే నిర్ణయం తో ప్రజలు ఉన్నారని తెలుస్తోంది .ప్రజల సొమ్ము అప్పనంగా ఖర్చు చేయాలనే ఆలోచనలో పాలకులు ఉండటం సరికాదని పేర్కొన్నారు. స్టడి టూర్ కాక పోతే చండిఘార్ ఎందుకు వెళ్ళారు అనేది ప్రశ్న. సదాశివపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు స్వంత నిధులతో టూర్ వెళ్ళారా లేదా ప్రభుత్వ నిధులతో వెళ్ళారా అనేది తెలుపాల్సి ఉంది. పట్టణ ప్రయోజనాల కోసం స్టడి టూర్ చండీఘర్ వెళ్లారు. మాస్టర్ ప్లాన్ అధ్యయనం అంతంతే అని పేర్కొంటున్నారు. స్వంత నిధులతో వెళితే అందుకు మున్సిపల్ సాధారణ బడ్జెట్ సమావేశంలో 15లక్షల ఆమోదం తెలిపారు. ఇక్కడే పలు అనుమానాలకు తావుకల్పిస్తున్నారు. ప్రజల సొమ్ము భక్షించే నాయకులు పేట కౌన్సిల్ లో ఉండటం పై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికైన నాటి నుంచి అనైతిక కార్యకలాపాల వేపు మొగ్గు చూపుతున్నారు. పట్టణంలో మంచి నీరు సమస్యలు తలెత్తిన వార్డు చెత్త పేరుక పోయిన మురుగు నీరు రోడ్ల పైకి ప్రవహించిన పట్టించు కోరు.ఈ లాంటి ప్రజా పాలకులు కౌన్సిల్ లో ఉండటం ప్రజల దురదృష్ట భావిస్తున్నారు. ఇటీవలి కాలం పట్టణంలో కుక్కల పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా కరిచి గాయపరిచిన ఆసుపత్రుల పలు ఐన పట్టించు కోని కౌన్సిల్ సభ్యులు నేడు ప్రజల సొమ్ముతో అధ్యయనం పేరున చండిఘర్ ఇతర రాష్ట్రాలకు ప్రాంతాలకు వెల్లటం పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

జల్సాల కోసం ప్రజా ధనం ఖర్చు చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టడి టూర్ లో బిజెపి,ఎం ఐ ఎం పార్టీ ల ఎంపిలతో పోటోలు దిగుతూ ప్రజలను మభ్య పెట్టు తున్నారు. ప్రజలు కల్పించిన అధికారం ఇచ్చింది స్వార్థ ప్రయోజనాల కోసం కాదని విమర్శిస్తున్నారు. ఐదు నెలల్లో తమ పదవి కాలం ముగుస్తుందని తెలిసినా కౌన్సిల్‌లో చండిఘార్ స్టడి టూర్ ఎలా ఆమోదిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ కమిషనర్ మద్దతు పలుకటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.ప్రజల సొమ్ము వృదా ఖర్చు చేయటం ఏమిటని పేర్కొంటున్నారు. అధికార దుర్వినియోగం పల్పడుతున్న కౌన్సిల్ పై చర్యలు తీసుకోని కౌన్సిల్ ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ లల్లో దుభరా ఖర్చులు ఉండరాదని ఆదేశాలు జారీచేశారు. ఐనా అతని ఆదేశాలు బేఖాతర్ చేస్తూ ప్రజల సొమ్మును అప్పనంగా ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలు దండిగా వున్నాయి. సదాశిపేట మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అధ్యయనం ఓ అభూత కల్పనగా మిగుల నిన్నదని తెలుస్తోంది. ఈ స్టడి టూర్లో కౌన్సిల్ ఉన్న మహిళ స్థానంలో వారి భర్తలు వెళ్ళడం వీరి చిత్త శుద్ధి తెలుపుతున్నాయి. మరి కొందరు విమాన ప్రయాణం చేయటం మరో అంశం. కొందరు సభ్యులు వెళ్ళడం మరి కొందరు వెళ్ళక పోవడంపై అనేక విమర్శలకు దారి తీస్తున్నాయి.

మున్సిపల్ ఖజానా సాధారణ నిధుల నుంచి ఖర్చు చెయాలనే నియమాలు ఉన్న వాటిని అసరగా చేసుకొని నిధుల దుర్విని యోగం చేయడం సరికాదని పెర్కొన్నారు. తమ ఇష్టం వచ్చిన రీతిలో ఖర్చు చేస్తూన్నా కౌన్సిల్ పై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు సంఘాలు డిమాండ్ చేశారు. 2041 మాస్టర్ ప్లాన్ పై మున్సిపల్ కౌన్సిల్ ఎలాంటి ఆమోదం తెలుప లేదు కనీసం తీర్మానం చేయాలేదు. కానీ కొత్త అధ్యయనానికి తెర లేపారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్ అధికారికంగా స్టడి టూర్ వెళ్ళారు. బిల్లులు చెల్లించడంపై ఉన్నత అధికారులను సంప్రదించి చర్యలు తీసుకొట్టమని పేర్కొన్నారు. 2041 సంవత్సరం వరకు ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ కోసం ఎలాంటి ప్రతిపాదనలు తీర్మానం కౌన్సిల్లో పెట్టలేదనీ తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు బిల్లుల చెల్లింపులపై విచా రిస్తామని పేర్కొన్నారు.

## 27న.. ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధి నేర్ధం భాస్కర్ గౌడ్**



**ఉప్పల్, ఆగస్టు 10(నిఘా న్యూస్):** ఈనెల 27వ తేదీ శుక్రవారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యోగ ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యమకారుడు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ పాల్గొని ఉప్పల్ రింగ్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో ముందు వరుసలో ఉన్న తెలంగాణ అమరుల కుటుంబాలు, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.స్వరాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యమకారుల అమరుల కుటుంబాలను, ఉద్యమ కారులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డుని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని లేని పక్షంలో తెలంగాణ ఉద్యమకారులు ఐక్యంగా రాష్ట్ర ఏర్పాటులో నష్టపోయిన ప్రతి ఉద్యమకారులకు న్యాయం జరిగే దాకా పోరాడుతామని వెల్లడించారు. ఈ నెల 27వ తేదీన నిర్వహించే తెలంగాణ ఆత్మీయ సమ్మేళనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్‌లను సానుకూలంగా ప్రకటించినట్లయితే రేవంత్ రెడ్డికి కృత ఉద్యమకారుల కృతజ్ఞత సభగా ఉంటుందని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులు ఐక్యంగా పోరాడి వారి హక్కులను సాధించుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు, ఫణిందర్ పాల్గొన్నారు.

## 13న.. హైదరాబాదులో మాదిగల విజయ దండోరా



**కంగ్టి, ఆగస్టు 10 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి హైదరాబాద్ గడ్డపై మొదటి సారి అడుగుపెడుతున్న సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఈనెల 13 తేదీన మాదిగల విజయ దండోరా నిర్వహిస్తున్నట్లు మాదిగ జర్నలిస్టుల పురం జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాదిగ మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన వర్గీకరణను కృష్ణ మాదిగ సాధించారు. విజయ ఉత్సవంతో హైదరాబాద్ నగరానికి తిరిగి వస్తున్న కృష్ణ మాదిగకు స్వాగతం పలుకాలని మాదిగలను కోరనైనది. ఊరు ఊరంతా కదిలి ఉప్పెనగ మారి రాజధానికి రావాలని పిలుపునిచ్చారు. మాదిగలను హైదరాబాద్‌కు తరలించే క్రమంలో ప్రతి మాదిగ జర్నలిస్టులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా తప్పనిసరిగా రాష్ట్ర రాజధానికి తరలి రావాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేకిస్తున్న కొందరు గుండెలు అదిరేలా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాలకులు వెంటనే అమలు చేసేలా మాదిగల ప్రదర్శన అంత పెద్ద ఎత్తున ఉంటుందన్నారు.

## భక్తి భావం పెంచేలా ఆలయాల నిర్మాణం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




**పటాన్‌చెరు, ఆగస్టు10 (నిఘా న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవాలయాలు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ, ప్రతి ఒక్కరిలో దైవచింతన పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 200కు పైగా దేవాలయాలు నిర్మించడంతో పాటు, పరమత సహనం పాటిస్తూ మసీదులు, ఆశిరా?నాలు, చర్చిలో నిర్మించి ప్రతి ఒక్కరిలో దైవచింతను పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# రిటైర్ అయిన కానిస్టేబుల్ కు...

# ఏఎస్ఐగా పదోన్నతి

- **పదోన్నతుల్లో పోలీస్ కానిస్టేబుళ్లకు తీరని అన్యాయం**
- **30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నా హెడ్ కానిస్టేబుళ్ల గానే విధులు**
- **సీనియార్టీని పట్టించుకోని పోలీసు ఉన్నతాధి కారులు**
- **హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుళ్ల దుస్థితి**




**హైదరాబాద్, ఆగస్ట్ 10(నిఘా న్యూస్):** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లకు పదోన్నతుల విషయంలో తీరని అన్యాయం జరుగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కానిస్టేబుళ్లుగా పోలీస్ శాఖలో చేరిన సిబ్బందికి సీనియార్టీ ప్రకారం పదోన్నతి కల్పించాల్సిన పోలీసు ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1989, 1990, 1992 బ్యాచ్ లకు చెందిన కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి సీనియార్టీ ప్రకారం ఉన్నతాధికారులు పదోన్నతులు కల్పించాల్సి ఉంది. అయితే ఈ బ్యాచ్ లకు చెందిన కానిస్టేబుళ్లు సీనియార్టీ ప్రకారం హెడ్ కానిస్టేబుళ్లుగా మాత్రమే పదోన్నతి పొందారు. ఆ తర్వాత సీనియార్టీ ప్రకారం వీరికి ఏఎస్సైలుగా, ఎస్సైలుగా పదోన్నతి కల్పించాల్సి ఉంది. కానీ వీరికి పదోన్నతులు కల్పించడంలో పోలీసు ఉన్నతాధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 1989,1990,1992 సంవత్సరాలలో పోలీస్ శాఖలో ఎస్సైలుగా భర్తీ అయిన అధికారులు నేడు సిఐలుగా, ఏసీపీలుగా, అడిషనల్ డీసీపీలుగా, కొంతమంది డిసిపిలుగా పదోన్నతులు పొందారు. కానీ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న తమకు మాత్రం పదోన్నతుల విషయంలో ఉన్నతాధికారులు న్యాయం చేయడం లేదని పలువురు హెడ్ కానిస్టేబుళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 ఏళ్లకు పైగా సర్వీస్ పూర్తి చేసుకుని రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్న తాము ఇప్పటికి హెడ్ కానిస్టేబుళ్లుగానే పనిచేయాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. పక్కనే ఉన్న సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న తమ బ్యాచ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారులు పదోన్నతి కల్పించగా, తమను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. గతంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించిన ఇద్దరు ఉన్నతాధికారుల తప్పుడు నిర్ణయాల వలన తమకు పదోన్నతుల్లో తీరని అన్యాయం జరుగుతుందని వారు అంటున్నారు. ఇదే కమిషనరేట్ పరిధిలో ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు గా విధులు నిర్వహించిన వారికి పదోన్నతులు కల్పించిన ఉన్నతాధికారులు తమపైన సవితి ప్రేమ చూపుతున్నారని వారు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా గత జులైలో అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి పదవి విరమణ పొందిన ఖాన్ ఖుర్షిద్ అహ్మద్ ఖాన్ కు ఆగస్టు నెలలో ఉన్నతాధికారులు ఏఎస్ఐగా పదోన్నతి కల్పించాలని వారు గుర్తు చేశారు. గత జులైలో కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐలు, ఏఎస్ఐలు, ఏఆర్ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు కలిపి మొత్తం 39మంది పదవి విరమణ పొందారని, అందులో (సీరియల్ నంబర్ 37) ఖాన్ ఖుర్షిద్ అహ్మద్ ఖాన్ (హెచ్ సి 5764) కూడా ఉన్నారని పలువురు హెడ్ కానిస్టేబుళ్లు తెలిపారు. అయితే ఈనెల 7వ తేదీన కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 22మంది హెడ్ కానిస్టేబుళ్లకు పోలీసు ఉన్నతాధికారులు పదోన్నతి కల్పించాలని, పదోన్నతి పొందిన జాబితాలో ఖుర్షిద్ అహ్మద్ ఖాన్ పేరు( సీరియల్ నంబర్ 14) ఉందని వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పదవి విరమణ పొందిన వారికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్న పోలీసు ఉన్నతాధికారులు, సీనియార్టీ ప్రకారం తమకు ఎందుకు న్యాయం చేయడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com